వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 151 విశాఖపట్నం, 25 మార్చి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256


## బ్యాంకర్లతో విశాఖ కలెక్టర్ రుణ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న వ్యవసాయ, స్వయం సహాయక సంఘాలు బ్యాంక్ లింకేజ్, హౌసింగ్, ఏపీ టిడ్కో ఇండ్లు తదితర రంగాలకు లక్ష్యం మేరకు అందరు బ్యాంకర్లు రుణాలందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జిల్లాకలెక్టర్ మల్లిఖార్జున బ్యాంకర్లు, జిల్లా అధికారులను కోరారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రుణ ప్రణాళిక మూడవ త్రైమాసికం అమలు , సాధించిన ప్రగతిపై బ్యాంకర్లతో డి సి సి / డి ఎల్ సి ఆర్ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మొత్తం రుణ ప్రణాళికలో డిసెంబర్ 2022 నెలాఖరు నాటికి రూ.49,422 కోట్లు పంపిణీ తో 186 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ రుణాల నిమిత్తం రూ.3,999 కోట్లు లక్షానికి గాను రూ.4,103 కోట్లతో 103 శాతం , ప్రాధాన్య రంగాలకు సంబంధించి రూ.13,758 కోట్ల లక్ష్యానికి గాను రూ. 9,454 కోట్లు పంపిణీ తో 70 శాతం, అప్రాధాన్యతా రంగాలకు రూ.12,876 కోట్ల లక్ష్యానికి గాను రూ. 39,968 కోట్లు రూపాయలతో 310 శాతం ప్రగతి సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన వారందరికి ఇళ్లు మంజూరు గావించడం జరిగిందని, వారికి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి గావించడంలో రుణాలను మంజూరు చేసి బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. అదే విధంగా ఏపీ టిడ్కో ఇండ్లకు పూర్తి సహకారం అందించాలని కోరారు. జగనన్న తోడు వంటి పథకాల క్రింద చిరు వ్యాపారులకు ఆర్థిక సహకారాన్ని అందించాలని, ఈ విషయంలో బ్యాంకర్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారుల సహకారాన్ని తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్ మరియు నాబార్డు స్కీంల క్రింద వ్యవసాయదారులు, మత్స్యకారులు మరియు పాడి రైతులను ఎంపిక చేసి పథకాల మంజూరులో

(మిగతా 2లో)

## టీబీ రహిత భారత్ ఉద్యమంలో ప్రజలను భాగస్వాములుగా చేశాం



**విజయవాడ, (పీఐబీ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న వారాణసీ లోని రుద్రాక్ష్ కన్ వెన్షన్ సెంటర్ లో జరిగిన 'వన్ వరల్డ్ టిబి సమిట్' ను ఉద్దేశించి ప్రసంగించారు. ఇండియాస్ ఏన్యువల్ టిబి రిపోర్ట్ 2023 ను ఆయన ఆవిష్కరించారుబీ దీనితో పాటు టిబి-ముక్త్ పంచాయత్ వంటి పలు కార్యక్రమాల ను సైతం ఆయన ప్రారంభించారు. టిబి ముక్త్ పంచాయత్ అనేది టిబి ప్రివెంటివ్ ట్రీట్ మెంట్ (టిపిటి) యొక్క ఒక చిన్న నమూనా కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ఆధికారికం గా దేశవ్యాప్తం గా అమలు పరచడం జరుగుతుంది. దీని తో పాటు టిబి కోసం ఉద్దేశించిన ఫ్యామిలి-సెంట్రిక్ కేర్ మాడల్ అనే కార్యక్రమాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. ప్రధాన మంత్రి నేశనల్ సెంటర్ ఫార్ డిజీజ్ కంట్రోల్ ఎండ్ హై కంటైన్ మెంట్ లబారటరి కి శంకుస్థాపన చేశారు. అలాగే, మెట్రోపాలిటన్ పబ్లిక్ హెల్థ్ సర్ వేలన్స్ యూనిటు ను వారాణసీ లో కేటాయించిన ప్రదేశాన్ని కూడా ఆయన పరిచయం చేశారు. ఎంపిక చేసిన రాష్ట్రాలకు/ కేంద్ర పాలిత ప్రాంతాలకు మరియు జిల్లాల కు టిబిని నిర్మూలించడంలో పురోగతిని నమోదు చేసినందుకు గాను పురస్కారాల ను కూడా ప్రధాన మంత్రి ప్రదానం చేశారు. ఈ పురస్కారాల ను రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతం స్థాయి లో కర్నాటక మరియు జమ్ము & కశ్మీర్ లతో పాటు జిల్లా స్థాయి లో నీలగిరీస్, పుల్ వామా, ఇంకా అనంత్ నాగ్ లు అందుకొన్నాయి.

ఈ సందర్భం లో స్టాప్ టిబి యొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లుసికా దితియు మాట్లాడుతూ, ఈ శిఖర సమ్మేళనం ప్రపంచం లో అత్యంత ప్రాచీన నగరాల లో ఒక నగరం అయినటువంటి వారాణసీ లో జరుగుతోంది. ఈ శిఖర సమ్మేళనం ప్రపంచంలో వేయి సంవత్సరాల నాటి నుండి ఉనికి లో ఉన్న ఒక వ్యాధి అయినటువంటి ట్యూబర్ క్యులోసిస్ లేదా టిబి (క్షయవ్యాధి) ని గురించి చర్చించడాని కి ఏర్పాటు చేసిందని వివరించారు. భారతదేశం లో టిబి వ్యాధిగ్రస్తుల సంఖ్య చాలా ఎక్కువ గా ఉంది. అయితే, ఇక్కడ ఎంతో చక్కటి ప్రణాళిక, మహత్వాకాంక్షలతో పాటు అనుకొన్న కార్యక్రమాల ను తిరుగులేని విధం గా ఆచరణ లోకి తీసుకు రావడం జరుగుతోందని ఆమె అన్నారు. జి-20 కి భారతదేశం అధ్యక్ష బాధ్యతల ను స్వీకరించడం ప్రపంచం లోని సంక్షేమ చర్యల లో ఒకటి అని చెప్పాలి అని కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ శిఖర సమ్మేళనం కోసం ఎంపిక చేసిన ఇతివృత్తం అయిన - 'ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం' యొక్క ప్రాముఖ్యాన్ని గురించి ఆమె సభికుల కు వివరించారు. ప్రధాన మంత్రి నాయకత్వం లో టిబి ని 2025 వ సంవత్సరాని కల్లా ఆనవాలు లేకుండా చేయాలి అనే మార్గం లో భారతదేశం పయనిస్తోందని ఆమె అన్నారు. భారతదేశం వంటి దేశాల ప్రయాస ల కారణం గా రోగ నిర్ధారణ సేవలను మరియు క్షయ సంబంధి చికిత్సలను అందుకొంటున్న ప్రజల సంఖ్య చరిత్ర లో మొట్టమొదటిసారి గా 3 మిలియన్ కు లోపే ఉంది అని ఆమె అన్నారు. టిబికి ఎదురొడ్డి నిలచే ప్రక్రియ మరియు టిబి ఫ్రీ ఇండియా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. 2025 వ సంవత్సరం కల్లా టిబిని భారతదేశం నిర్మూలించగలదన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. న్యూ యార్క్ లో ఐక్య రాజ్య సమితి సాధారణ సభ లో సెప్టెంబర్ 22 వ తేదీ నాడు క్షయవ్యాధి అంశం పై ఐరాస ఉన్నత స్థాయి సమావేశం జరుగనుందని కూడా ఆమె వెల్లడించారు. ఆ సమావేశాని కి ప్రధాన మంత్రి విచ్చేయాలని ఆమె మనవి చేశారు.

క్షయవ్యాధికి వ్యతిరేకంగా సాగుతున్న ఈ సమరం లో ముందు వరుస లో నిలబడి ప్రపంచం లోని ఇతర నాయకులకు ప్రేరణను అందించాలని ప్రధాన మంత్రి కి ఆమె విజ్ఞప్తి చేశారు. సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, 'వన్ వరల్డ్ టిబి సమిట్' వారాణసీలో జరుగుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఈ నగరానికి తాను ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆయన గుర్తుకు తీసుకు వచ్చారు. కాశీ నగరం ఒక చిరకాల ప్రవాహం వంటిది, ఈ నగరం వేల సంవత్సరాలుగా మానవ జాతి యొక్క కఠోర శ్రమ మరియు ప్రయాసలకు

(మిగతా 2లో)

## జి-20 సమావేశాలకు ఏయూ భాగస్వామ్య సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా యువత నడచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సిఐడి విభాగం అడిషనల్ డిజిపి ఎన్.సంజయ్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జి 20 సన్నాహక సదస్సులో భాగంగా నిర్వహించిన యూనివర్సిటీ కనక్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ భారతీయుడుగా నిలుస్తూ, భారతీయ తత్వాన్ని ప్రపంచానికి అందించే ప్రయత్నం చేయాలన్నారు. దేశానికి అత్యధిక ప్రాధాన్యత, గుర్తింపు, గౌరవం లభించే దిశగా యువతరం పనిచేయాలన్నారు. విభిన్న భాషలను నేర్చుకునే ప్రయత్నం చేయాలని యువతకు సూచించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ జి 20 నిర్వహణ బాధ్యత భారత్‌కు లభించడం దేశానికే గర్వకారణమన్నారు. ప్రపంచానికి అవసరమైన విలువైన మానవ వనరులను అందించే స్థాయికి భారత్ చేరిందన్నారు. విలువలను పాటించడం, ఆచరించడంలో భారతీయులు ముందుంటారన్నారు. ప్రంపంచానికి అవసరమైన ఆర్థిక సంపదను సృష్టించే శక్తి భారతీయ యువత సొంతమన్నారు.

భారత ప్రభుత్వ పూర్వ దౌత్యవేత్త గితీష్ శర్మ మాట్లాడుతూ ప్రపంచాన్ని ప్రభావితం చేసే దేశాలు జి 20 సదస్సులో పాల్గొంటాయన్నారు. అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మెరుగుపరచుకోవాలని సూచించారు. దాతృత్వం మన జీవనంలో అంతర్భాగంగా ఉంటోందన్నారు. ప్రపంచానికి వాక్సిన్‌ను అందించిన ఘనత భారత్ సొంతమన్నారు. భారత విదేశీ మంత్రిత్వ శాఖలో చేరాలని యువతకు సూచించారు. ఏయూ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఆచార్య జి.వీర్రాజు, ఏయూ విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ మూర్తి, పాండిచ్చేరి వర్సిటీ డీన్ ఆచార్య ఏ.సుబ్రహ్మణ్య రాజు, ఆర్ఐఎస్ ప్రతినిధి ఆలీ, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ తదితరలు ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు.

## కుంకుమ పువ్వు కృత్రిమ సాగుకు ప్రోత్సాహం

**న్యూఢిల్లీ:** కృత్రిమ వాతావరణంలో కుంకుమ పువ్వు సాగును ప్రోత్సహించే దిశగా వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఇప్పటికే చర్యలు తీసుకుందని ఆ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో ఒక యువ వ్యవసాయ పట్టభద్రురాలు ప్రయోగాత్మకంగా కుంకుమ పువ్వును సాగు మొదలెట్టి తొలి ప్రయత్నంలోనే స్వచ్ఛమైన 200 గ్రాముల ఫస్ట్ గ్రేడ్ దిగుబడి సాధించిన విషయం మీ మంత్రిత్వ శాఖ దృష్టికి వచ్చిందా అని రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. దీనికి మంత్రి జవాబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం వ్యవసాయంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన విద్యార్థిని ఒకరు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో తన ఇంట్లోనే హ్యూమిడిఫైర్స్ సాయంతో సెమి హైడ్రోపోనిక్స్ పరిస్థితులు సృష్టించి కుంకుమ పువ్వును సాగు చేస్తున్నట్లు తెలిసిందని చెప్పారు.

జమ్మూ, కాశ్మీర్‌లోని పంపోర్, పుల్వామా, బుడ్గాం, శ్రీనగర్ ప్రాంతాల్లో కుంకుమ పువ్వు సాగుకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున అక్కడ వాణిజ్య స్థాయిలో ఈ పంట సాగు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. సమశీతోష్ణ వాతావరణం, నీరు నిల్వని వదులైన భూమి కుంకుమ పువ్వు సాగుకు అనువైన పరిస్థితులు కల్పిస్తాయి. భూమిలో పీహెచ్ విలువ 6.3 నుంచి 8.3 వరకు ఉండాలి. వాతావరణం ఎండా కాలంలో 23 నుంచి 27 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య శీతాకాలం అయింతే మైనస్ 15 డిగ్రీల నుంచి మైనస్ 20 డిగ్రీల

(మిగతా 2లో)




## జీఓ 52 వెంటనే రద్దు చేసే వరకు పోరాటం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఢిల్లీ జాతీయ బీజేపీ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ జాతీయ గిరిజన మోర్చా పదాధికారులు, రాష్ట్ర ఇంచార్జ్,కో ఇంచార్జెస్ మరియు వివిధ రాష్ట్రాల గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కార్యాచరణ, ప్రణాళిక,సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ గిరిజన మోర్చా అధ్యక్షులు శ్రీ సెమిర్ ఒరన్ గారు అధ్యక్షన జాతీయ బీజేపీ పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి సంతోష్ జీ,సహా సంస్థాగత ప్రధాన కార్యదర్శి మరియు జాతీయ గిరిజన మోర్చా ఇంచార్జ్ సతీష్ జీ ముఖ్యాతిధిగా పాల్గొని 2024 "సం"లో గిరిజన మోర్చా ధ్వారా గెలుపు కోసం కార్యాచరణ ,ప్రణాళిక,సమీక్ష నాయకులు అభిప్రాయం తెలుసు కోడం జరిగింది.సమావేశం తరువాత బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గిరిజన మోర్చా అధ్యక్షులు ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో సమస్యలు GO no 3 అమలు ,GO no 52 రద్దు( బోయి వాల్మీకి ST జాభితా చేర్చుట) ,గిరిజన చట్టాలు ప్రతిష్టం అమలు చేయుటకు,బాగోశా ST సర్టిఫికేట్ ,పోలవరం ప్రాజెక్టుట్ వలన నష్ట పోయిన గిరిజనలకు RNR పేకేజ్ వెంటనే చెల్లించాలని మరియు అనేక సమస్యలుపై వినతిపత్రాన్ని సంతోష్ జీ, రాజ్యసభ సభ్యులు సెమిర్ ఒరన్‌కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వ రరావు, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కె.కె.వి.వి సత్యనారాయణ రెడ్డి,జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు రముచంద్ర నాయక్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీ లో రెండు కీలక తీర్మానాలు

**అమరావతి:** ఏపీ అసెంబ్లీ లో రెండు కీలక తీర్మానాలు చేశారు. బోయ, వాల్మీకి కులస్తులను ఎస్టీల్లో చేర్చాలంటూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలంటూ మరో తీర్మానం చేశారు. ఈ రెండు తీర్మానాలను కేంద్రానికి పంపుతున్నామని సీఎం జగన్ తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు ఈ తీర్మానాలతో ఇబ్బంది ఉండదని, మతం మారినంత మాత్రాన దళితుల స్థితిగతుల్లో మార్పురాదని, కావాలనే కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరి రోజు ఏపీ అసెంబ్లీ సమావేశా ల్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆఖరి రోజు కూడా టీడీపీ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. శుక్రవారం ఉదయం సభ మొదలైన వెంటనే స్పీకర్ తమ్మినేని సీతారాం(ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ సభ్యుల ఆందోళనలతో రసాభాస చోటు చేసుకుంది. దీంతో టీడీపీ సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేశారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా నవరత్నాల్లో పేదలందరికీ ఇళ్లలో భాగంగా 30 లక్షల మందికి ఇంటి స్థలాలు కేటాయించామని మల్లాదివిష్ణు తెలిపారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపించారు. మల్లాది విష్ణు వ్యాఖ్యలపై టీడీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. సభలో ఆందోళనకు దిగారు. పోడియం వైపు దూసుకెళ్లి నిరసన తెలిపారు. దీంతో స్పీకర్ టీడీపీ సభ్యులను ఒకరోజు పాటు సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# జి-20 ప్రతినిధులను ఆకట్టుకునేలా నగర సుందరీకరణ పనులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో మార్చి 28, 29 తేదీలలో ప్రతిష్టాత్మకంగా జరుగనున్న జి-20 సదస్సు కార్యక్రమానికి దేశవిదేశాల నుండి విశాఖ నగరానికి విచ్చేస్తున్న ప్రతినిధులను, అతిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సుందరీకరణ పనులతో జివిఎంసి తీర్చిదిద్దుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శుక్రవారం ఆమె డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, జివిఎంసి కమీషనర్ పి. రాజాబాబు, యితర జివిఎంసి అధికారులతో కలిసి జి-20 సదస్సుకు సంబంధించి విశాఖ నగరంలో విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ నుండి రాడిసన్ బ్లూ హొటల్ వరకు చేపట్టిన పలు అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులను పరిశీలిస్తూ పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా నగర మేయర్ మాట్లాడుతూ, జి-20 సదస్సుకు దేశవిదేశాల నుండి విచ్చేస్తున్న అతిధులకు, ప్రతినిధులకు విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ నందు ఆహ్వానం పలికే ఏర్పాట్లను, ఎయిర్ పోర్ట్ సమీపములో సుందరీకరణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులు ఏర్పాటులలో లోటుపాట్లు లేకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సూచించారని ఆమె అన్నారు. అనంతరం ఎన్ఎడి కొత్తరోడ్ వద్ద సుందరీకరణ పనులను పరిశీలించారు. ఆర్ & బి జంక్షన్ వద్ద మాధవధార వాటర్ పంప్ హౌస్ ను పరిశీలించారు. ఈ పంప్ హౌస్ ను పరిశీలించేందుకు జి-20 సదస్సుకు విచ్చేసిన ప్రతినిధులకు.., పంప్ హౌస్ ద్వారా 24 గంటలు నీటి సరఫరా ఆ ప్రాంత ప్రజలకు నిరాటంకంగా అందించడం జరుగుతుందని, నీటి సరఫరాలో ఎక్కడ అంతరాయాలు లేకుండా వున్నాయని, ఈ పంప్ హౌస్ ఎ.డి.బి. నిధులతో ఏర్పాటు చేయడమైనదని, డిజిటల్ స్క్రీన్ పై వారికి వివరించే ఏర్పాట్లు చేస్తున్నామని కమీషనర్ మేయర్ కు తెలిపారు. అనంతరం తాటిచెట్లపాలెం, తెలుగుతల్లి ఫ్లై-ఓవర్ వద్ద వినూత్నమైన ఆకృతులతో, జి-20 సదస్సులో పాల్గొంటున్న విదేశాల పేర్లు, ఆయా దేశాల ప్రాముఖ్యతను చూపే చిత్రాలను గోడలపై రంగు రంగులతో వేసిన పెయింటింగ్లను మేయర్ పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీ వద్ద మోడల్ బస్సు స్టాప్ ను, ఉడా స్మార్ట్ సిటీ పార్క్ నందు అతిధులు వీక్షించేందుకు, నగరంలో %+%-20 సదస్సు జరుగుతున్నందుకు చిహ్నంగా 20 దేశాల జెండాలతో నిర్మిస్తున్న %+%-20 పైలాన్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం జోడుగుల్లపాలెం బీచ్ ఏరియా, సీతకొండ బీచ్, సాగర్ నగర్, రాడిసన్ హొటల్ బీచ్ ప్రదేశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను ఆమె పరిశీలించి త్వరితగతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సీత కొండ బీచ్ వద్ద వ్యూ పాయింట్ ను డాక్టర్ వైఎస్అర్ వ్యూ పాయింట్ గా నామకరణం చేసేందుకు ప్రతిపాదనలను చేస్తున్నామని మేయర్ తెలిపారు. జరుగబోతున్న జి-20 సదస్సు నందు ఎటువంటి లోపాలు లేకుండా, సంపూర్ణ సమచారంతో ఈ విశాఖ నగరం అతిధులను ఆకట్టుకునేలా ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్లను సూక్ష్మంగా పరిశీలించే చర్యలు చేపట్టాలని మేయర్ కమీషనర్ కు సూచించారు.

అనంతరం ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్ మాట్లాడుతూ, జి-20 సదస్సు విశాఖ నగరం లో జరగడం మన నగరానికే ఒక తలమానికం అని, తద్వారా ఈ విశాఖనగరం లో పూర్తిగా సుందరీకరణ పనులతో తీర్చిదిద్దబడుతుందని, నగరంలో గల గోడలు వివిధ ఆకృతులలతో, రంగు రంగుల చిత్రాలతో అతిధులను ఆకట్టుకునే విధంగా జివిఎంసి సిద్ధం చేస్తుందన్నారు.

అనంతరం ఈ పర్యటనలో కమీషనర్ మాట్లాడుతూ, విశాఖపట్నంలో ఇప్పుడు జరుగబోతున్న జి-20 సదస్సు మరలా 25 సంవత్సరముల తరువాత విశాఖపట్నంలో జరుగనుందని కమీషనర్ మేయర్ కు తెలిపారు. విశాఖ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే ధ్యేయంతో జి.వి.ఎం.సి. యంత్రాంగం పని చేస్తుందన్నారు. నగర సంస్కృతి, సంప్రదాయాల్ని జి-20 వేదికగా దేశ, విదేశాలకు వివరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నజి-20 సదస్సుల నేపథ్యంలో విశాఖ వ్యాప్తంగా సుమారు రూ.150కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. విశాఖలో వినూత్నంగా సోలార్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేసి, విద్యుత్ ను ఆదా చేయడమే కాకుండా, కాలుష్యాన్ని నివారిస్తూ, ఆర్థిక లాభం జివిఎంసి పొందుతుందన్నారు. 24 గంటలు ప్రజలకు మంచి నీటి సరఫారాను అందించడం జరుగుతుందన్నారు. వేస్ట్ వాటర్ ను రీసైక్లింగ్ చేయడం ద్వారా వచ్చిన మంచి నీటిని నగరంలో గల పరిశ్రమలకు సరఫరా చేయడం ద్వారా జివిఎంసి కు ఆదాయం చేకూరుతుందన్నారు. జాతీయ రహదారితో పాటు గ్రీన్ బెల్టు లను, విద్యుత్ స్తంభాలు, విద్యుదీకరణ పనులు, పిల్లల ఆట పరికరాలు, వ్యాయమ పరికరాలు, పార్కింగ్, వ్యాపార సముదాయం, బీచ్ వ్యూ పాయింట్లతో నగరంలో సీతకొండ, సాగర్ నగర్, గుడ్లవానిపాలెం బీచ్ లను జి-20 పనులలో భాగంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని కమీషనర్ తెలిపారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు , అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసి రావు, పర్యవేక్షక ఇంజనీర్లు వేణు గోపాల్, సత్యనారాయణ రాజు, శాంసన్ రాజు, జోనల్ కమీషనర్ లు ఆర్ జి వి కృష్ణ, మల్లయ్య నాయుడు, కనక మహాలక్ష్మి, కార్యనివాహక ఇంజనీర్లు, ఎఎంఒహెచ్లు డాక్టర్. ఎన్. కిషోర్, డాక్టర్ రాజేష్, డి.ఇ.ఇ.లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగం

శనివారం 25-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : శు. చవితి రా. 06.57
నక్షత్రం : భరణి ప. 03.55
వర్జ్యం : తె. 04.12 ల 05.50




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## బోయి వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చాలని వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీ లో చేసిన తీర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నాం



**అల్లూరి జిల్లా, పాడేరు, (విశాఖ సమాచారమ్):** బోయ వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చుతూ వైసీపీ ప్రభుత్వం నేడు అసెంబ్లీ లో చేసిన తీర్మాణాన్ని బీజేపీ అరకు పార్లమెంట్ తరుపున తీవ్రంగా కండిస్తున్నామని బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు.గిరిజన సంస్కృతి, ఆచార వ్యవహారాలను పాటించని వారిని,గిరిజన ప్రజల హక్కులను కాలరాసే తీర్మానాన్ని అసలు వైసీపీ ప్రభుత్వం ఎలా ఆమెదిస్తుందన్నారు,తీర్మానం చేసేటప్పుడు అసెంబ్లీ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, గిరిజన ఎమ్మెల్యే లు చోద్యం చూస్తున్నార అని వారిని ప్రశ్నించారు,గిరిజన ప్రజల ఓట్ల తో గెలిచి గిరిజన హక్కులకే తూట్లు పొడుస్తారా అన్నారు. ఇకనైనా వైసీపీ ప్రజా ప్రతి నిధులు జగన్ మోహన్ రెడ్డి గారికి వైసీపీ పార్టీ కి భజన చెయ్యకుండా గిరిజన ప్రజల పక్షాన నిలబడాలన్నారు. లేక పోతే గతం లో రాష్ట్రాన్ని పాలించిన టీడీపీ గతే వైసీపీ ప్రభుత్వానికి పడుతుందన్నారు,గిరిజన ప్రజల ఓట్ల తో గెలిచి రాజకీయ పదవులు అనుభవిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు,ఎంపీటీసి లు, సర్పంచ్ లు సామూహికంగా పదవులకు రాజీనామా చేసి గిరిజన ప్రజలకు మద్దత్తుగా నిలవాలన్నారు. లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి రాబోయే రోజుల్లో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### కుంకుమ పువ్వు కృత్రిమ సాగుకు ప్రోత్సాహం

సెంటీగ్రేడ్‌కు తగ్గకుండా ఉంటే మంచి నాణ్యమైన కుంకుమ పువ్వు దిగుబడి సాధించవచ్చని మంత్రి తెలిపారు. కృత్రిమ వాతావరణంలో నిరూపితమైన టెక్నాలజీని వినియోగించి కుంకుమ పువ్వుతో సహా ఎలాంటి పంటలు సాగు చేయడానికైనా ఉద్యానవన పంటల సమగ్ర అభివృద్ధి మిషన్ (ఎంఐడీహెచ్) ద్వారా వ్యవసాయ మంత్రిత్వ శాఖ మద్దతు ఇస్తుందని మంత్రి తెలిపారు. ఈ విధంగా చేపట్టే కృత్రిమ పంటల సాగుకు అవసరమయ్యే పాలిహౌస్, కృత్రిమ వాతావరణ కల్పన కోసం చేపట్టే నిర్మాణాల ఖర్చులో 50 శాతం వ్యవసాయ మంత్రిత్వ శాఖ భరిస్తుందని ఆయన తెలిపారు. ప్లాంటేషన్ కోసం మౌలిక వసతుల అభివృద్ధిలో భాగమైన ఫాన్, పాడ్ సిస్టమ్, సహజమైన వెంటిలేషన్ కోసం నిర్మించే ట్యూబ్యులర్ స్ట్రక్చర్, వుడెన్ స్ట్రక్చర్, బాంబూ స్ట్రక్చర్ వంటి వాటి నిర్మాణంలో 50 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

### బ్యాంకర్లతో విశాఖ కలెక్టర్ రుణ సమీక్ష

ఎదురయ్యే సమస్యలను బ్యాంకర్లు అధికారులతో చర్చించి వాటిని నివృత్తి చేసుకుని లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చాలన్నారు. జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింతగా చేరేందుకు అవసరమైన అదనపు బ్రాంచీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.లబ్ధి దారులకు మంజూరు చేసిన రుణ వివరాలు వ్యవసాయ, డీఆర్డీఏ , జీవీఎంసీ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత జలధార, యువ పారిశ్రామికవేత్తల పథకాలకు ఈ నెల 31 వరకు మాత్రమే గడువు ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామాలలో రైతుల కోసం రుణ మేళాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణకు రైతులకు రుణాలు అందించాలని అన్నారు. తదుపరి కలెక్టరు ఎమ్.ఎస్.ఎం.ఇ, ముద్ర లోన్స్, స్టాండ్అప్ ఇండియా, పీ.ఎం స్వనిధి, పీఎంఈజీపీ తదితర రుణాలకు గాను బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎల్.డి.ఎం వి.ఎస్. శర్మ, ఆర్.బి.ఐ ఎ జి ఎం నాగ ప్రవీణ్ , డిఆర్డిఏ పి.డి శోభారాణి , ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమణ మూర్తి , జీ.వి.ఎం.సి యు.సీ.డి పిడి పాపి నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి అప్పల నాయుడు, జెడి పశుసంవర్ధక శాఖ డా.రామకృష్ణ, జెడి మత్స్యశాఖ, పలువురు జిల్లా అధికారులు, బ్యాంకర్లు ఈ సమావేశానికి హాజరైయ్యారు.

### టీబీ రహిత భారత్ ఉద్యమంలో ప్రజలను భాగస్వాములుగా చేశాం

సాక్షిగా ఉందని ఆయన అన్నారు. "ఎటువంటి అవరోధం ఎదురైనప్పటికీ కూడాను,సబ్ కా ప్రయాస్ (అందరి ప్రయత్నాల)తో సరిక్రొత్త దారుల ను తెరవవచ్చని కాశీ ఎల్లవేళలా నిరూపిస్తూ వచ్చింది" అని ఆయన వ్యాఖ్యానించారు. క్షయ వంటి వ్యాధుల కు వ్యతిరేకం గా జరుగుతూ ఉన్న పోరాటం లో ప్రపంచ సంకల్పాల కు కాశీ నూతన శక్తి ని ప్రసాదించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కుష్టువ్యాధికి వ్యతిరేకంగా 2001లో గుజరాత్ ప్రజలు తనకు అవకాశం ఇచ్చారని, గుజరాత్ లో కుష్టువ్యాధి రేటు 23 శాతం నుంచి 1 శాతం కంటే తక్కువకు తగ్గిందని తెలిపారు. 2007లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కుష్టువ్యాధి ఆసుపత్రిని మూసివేశారని గుర్తు చేశారు. ఇందులో సామాజిక సంస్థల పాత్ర, ప్రజల భాగస్వామ్యం గురించి కూడా ఆయన ప్రస్తావించారు అలాగే టిబికి వ్యతిరేకంగా భారతదేశం విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "నేటి నవ భారతం తన లక్ష్యాలను సాధించడంలో ప్రసిద్ధి చెందింది" అని ప్రధాన మంత్రి అన్నారు బహిరంగ మలవిసర్జన రహితంగా ఉండాలనే ప్రతిజ్ఞను సాధించడం, సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడం, నిర్ణీత శాతం పెట్రోల్ లో ఇథనాల్ కలపాలనే లక్ష్యాన్ని నిర్ణీత సమయానికి ముందే సాధించడం ఇందుకు ఉదాహరణలుగా పేర్కొన్నారు.

"ప్రజా భాగస్వామ్యం శక్తి యావత్ ప్రపంచం విశ్వాసాన్ని పెంచుతోంది", అని ఆయన వ్యాఖ్యానించారు. టిబికి వ్యతిరేకంగా భారతదేశం చేసిన పోరాటం విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం కారణమని ఆయన పేర్కొన్నారు. టీబీ రోగులకు వ్యాధిపై అవగాహన కల్పించడంపై అందరూ సమాన శ్రద్ధ చూపాలని కోరారు.

కాశీలో కూడా ఆరోగ్య సేవల విస్తరణకు తీసుకున్న చర్యలను ప్రధాని వివరించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ వారణాసి శాఖను ఈ రోజు ప్రారంభించారు. పబ్లిక్ హెల్త్ సర్వైలెన్స్ యూనిట్ కూడా పనిచేయడం ప్రారంభించింది. బి హెచ్ యు లోని చైల్డ్ కేర్ ఇన్ స్టిట్యూట్, బ్లడ్ బ్యాంకుల ఆధునీకరణ, మోడ్రన్ ట్రామా సెంటర్, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, 70 వేల మందికి పైగా రోగులు చికిత్స పొందిన పండిట్ మదన్ మోహన్ మాలవీయ క్యాన్సర్ సెంటర్ గురించి కూడా ప్రధాని తెలిపారు.

కబీర్ చౌరా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి, డయాలసిస్ సౌకర్యాలు, సిటి స్కాన్ సౌకర్యాలు, కాశీ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల విస్తరణ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. వారణాసిలో ఆయుష్మాన్ భారత్ పథకం కింద 1.5 లక్షల మందికి పైగా రోగులకు ఉచిత చికిత్స లభించింది. 70 కి పైగా జన ఔషధి కేంద్రాలు రోగులకు తక్కువ ధరలకు మందులను అందిస్తున్నాయి.


ప్రసంగాన్ని ముగిస్తూ, అనుభవం, నైపుణ్యం ,సంకల్ప శక్తిని ఉపయోగించడం ద్వారా టిబిని నిర్మూలించే ప్రచారంలో భారతదేశం నిమగ్నమై ఉందని ప్రధాన మంత్రి చెప్పారు. అవసరమైన ప్రతి దేశానికి సహాయం చేయడానికి భారతదేశం నిరంతరం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 'సబ్ కా ప్రయాస్ (అందరి కృషి)తోనే టీబీకి వ్యతిరేకంగా మా ఉద్యమం విజయవంతమవుతుంది. ఈ రోజు మన ప్రయత్నాలు మన సురక్షిత భవిష్యత్తు పునాదిని బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను, మన భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అప్పగించే స్థితిలో మనం ఉంటాము" అని ప్రధాన మంత్రి ముగించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ అనాదిబెన్ పటేల్, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుఖ్ మాండవీయ, ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్, స్టాప్ టిబి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లూసికా డిటియు తదితరులు పాల్గొన్నారు.

## జి-20 సదస్సుకు సమన్వయంతో పనిచేసి విజయవంతం గావించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జి-20 సదస్సుకు అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం గావించాలని నగర పోలీసు కమీషనర్ శ్రీకాంత్ సూచించారు. నగరంలో ఈ నెల 28, 29, 30 తేదీలలో జి-20 సదస్సు నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఎ.యస్.ఎల్. లో భాగంగా రాడిసన్ బ్లూ హొటల్లో సదస్సు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీలలో నిర్వహించబోయే జి-20 సదస్సు దేశానికి, రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించాలన్నారు. వివిధ దేశాల నుండి వచ్చే అతిథులకు విమానాశ్రయంలో స్వాగత ఏర్పాట్లు, లైజన్ ఆఫీసర్లు, తదితర ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు చేశారు. జి-20 అతిథులకు నగరంలోని పర్యాటక ప్రాంతాలు, కాపులుప్పాడ వద్ద ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, మాదవధార వద్ద వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టులను సందర్శిస్తారన్నారు. 28వ తేదీన గాలా డిన్నర్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 29వ తేదీన ఉదయం యోగా కార్యక్రమం ఉంటుందని చెప్పారు. జి-20 సదస్సు జరుగనున్న రోజుల్లో జిల్లాలో డ్రోన్లతో ఎలాంటి కార్యక్రమాలు చేయరాదని స్పష్టం చేశారు. ఈ దిశగా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.అతిథులు సందర్శించే రోజుల్లో పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు ప్రవేశం ఉండదన్నారు. సదస్సుకు వచ్చే అతిథులకు సాంప్రదాయ పద్ధతులలో స్వాగత ఏర్పాట్లు చేస్తామని జివిఎంసి కమిషనర్ పి. రాజబాబు వివరించారు. హొటల్ వద్ద పార్కింగ్, సదస్సుకు వచ్చే అతిథులు రిజిస్ట్రేషన్ కౌంటర్, వసతి, తదితర విషయాలపై నగర పోలీసు కమిషనర్ జివిఎంసి కమిషనర్ పి. రాజబాబు, జెసి కెయస్ విశ్వనాథన్, డిసిపి సుమిత్ సునీల్ గరుడ్ లతో చర్చించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎపిఇపిడిసియల్ అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే స్థలం, స్టాల్స్ ఏర్పాటుకు పలు సూచనలను పోలీసు కమిషనర్ శ్రీకాంత్ జారీ చేశారు. బీచ్ ఫ్రంట్ ను పరిశీలించి అతిథులకు సిటింగ్ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, డిసిపి సుమిత్ సునీల్ గరుడ్, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, జోనల్ కమీషనర్, పలువురు పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాపులుప్పాడ వద్ద ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవలోని ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, మాదవధారలోని వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టులను సందర్శించారు.

## పద్మశ్రీ చంద్రశేఖర్‌కు ఘన సన్మానం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సంకురాత్రి ఫౌండేషన్ ఛైర్మన్ డా.ఎస్.చంద్రశేఖర్ దేశ అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకుని తొలిసారి కాకినాడ విచ్చేసిన సందర్భంగా జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారి నేతృత్వంలో అధికారులు, నగర ప్రముఖులు, రాజకీయ నాయకులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ తీవ్రవాదుల ఘాతుకంతో విమాన ప్రమాదంలో భార్య, పిల్లల మరణంతో విషాదంలో ఉన్న డా.సంకురాత్రి చంద్రశేఖర్ గారు ధృడసంకల్పంతో సమాజానికి సేవా చేయాలనుకోవడం అభినందనీయమన్నారు. పేదలకు సేవ చేస్తూ ఆ తృప్తి, ఆనందంలోనే తన భార్యా పిల్లలను చూసుకోవడం జరుగుతుందన్నారు. కుమారుడు కిరణ్ పేరుతో కంటి ఆసుపత్రిని, కుమార్తె శారద పేరుతో విద్యాలయాన్ని నెలకొల్పి ఎంతోమంది పేద రోగులకు, విద్యార్థులకు విద్య, వైద్య సేవలందిస్తున్నారన్నారు.

ఉభయగోదావరి జిల్లాల్లో గత 30 సంవత్సరాల నుండి పేద ప్రజలకు, విద్యార్థులకు సేవలందించి నేడు యావత్ భారతదేశానికే వన్నె తెచ్చిన మానవతామూర్తి డా.సంకురాత్రి చంద్రశేఖర్ గారు అని పేర్కొన్నారు. డా.ఎస్.చంద్రశేఖర్ యుసిఇకె అకడమిక్ కౌన్సిల్ మెంబర్ కావడం యూనివర్శిటీకే గర్వకారణం అని తెలిపారు. డా.సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రధానం చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నాలుగు దశాబ్దాలుగా విద్య, వైద్యం, కళా రంగాలలో అవకాశం ఉన్నంత మేర సమాజానికి ఉపయోగపడేలా పనిచేశానన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టియుకె రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్లు ప్రొ.కె. పద్మరాజు, ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం. హెచ్.ఎం.కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు.వి.రత్నకుమారి, రిటైర్డ్ ప్రొఫెసర్ డా.జి.అబ్బయ్య, కుడా ఛైర్‌పర్సన్ శ్రీమతి రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ శ్రీమతి సుంకర శివప్రసన్న, అధికారులు, నగర ప్రముఖులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

శనివారం 25-03-2023


## ఇవి భారతీయ క్షణాలు.. ఇది భారతయుగం

డెబ్బై ఐదేళ్ళలో కాదు.. డెబ్బై నెలలలో కూడా కాదు.. కనీసం డెబ్బై వారాల్లో కూడా కాదు..

కేవలం గత డెబ్బై ఐదు రోజుల్లో (2023 లో) దేశంలో జరిగిన ప్రగతిని.. నిన్న ఢిల్లీలో జరిగిన ఇండియాటుడే వార్షిక కాన్క్లేవ్‌లో.. తెలియజేసి సభికులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిన.. ప్రధాని నరేంద్ర మోదీ గారు..

ఆ వివరాలేంటో ఒకసారి చూద్దాం..

1. భారతదేశ చరిత్రలో మొదటిసారి.. ఈ యేడాది.. హరిత బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది ఆర్థికశాఖ.

2. కర్ణాటకలోని శివమొగ్గలో సరికొత్త ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడ్డది.

3. ముంబై మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లో తదుపరి దశ నిర్మాణం మొదలైంది.

4. అతిపెద్ద లక్జరీ క్రూయిజ్ షిప్ "గంగా విలాస్" ప్రారంభించబడ్డది.

5. పలువరుసల బెంగుళూర్-మైసూర్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభించబడింది.

6. ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలో ఒక సెక్షన్‌లో ట్రాఫిక్ అనుమతించబడింది.

7. కర్ణాటకలోని ధార్వాడ్‌లో ప్రారంభమైన సరికొత్త ఐఐటి శాశ్వత భవనాల నిర్మాణం పూర్తైంది.

8. అండమాన్ & నికోబార్ దీవుల్లోని 21 దీవులకు వీర్‌చక్ర అవార్డులు పొందిన వీరజవాన్ల పేర్లు పెట్టడం జరిగింది.

9. పెట్రోల్‌లో 20% ఇథనాల్ కలిపిన బ్లెండెడ్ పెట్రోల్ ఇ20 సరఫరా మొదలైంది.

10. ఆసియాలోకెల్లా అతిపెద్ద హెలికాప్టర్ తయారీ కేంద్రం కర్ణాటకలోని తుంకూర్‌లో మొదలైంది.

11. ఎయిర్‌ఇండియా ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఎయిర్‌క్రాఫ్ట్ కొనుగోలు ఒప్పందం చేసుకొంది.

12. ఈ-సంజీవని యాప్ ద్వారా.. 10 కోట్ల టెలి-కన్సల్టేషన్ (ఆరోగ్య) సేవలు అందించడం జరిగింది.

13. ఎనిమిది కోట్ల గృహాలకు.. కొత్త ట్యాప్‌వాటర్ కనెక్షన్లు ఇవ్వబడ్డాయి.

14. యూపీ ఉత్తరాఖండ్‌లలోని రైలు మార్గాల ఒంద శాతం విద్యుదీకరణ పూర్తైంది.

15. కునో నేషనల్ పార్క్‌లోకి 12 కొత్త చీతాలు ఒచ్చి చేరాయ్.

16. భారతీయ మహిళల క్రికెట్ టీమ్ అండర్-19 %%20 వరల్డ్‌కప్ గెలుచుకొంది.

17. దేశానికి రెండు ఆస్కార్ అవార్డులు ఒచ్చాయ్.

18. ఈ 75 రోజుల్లోనే జి-20 కి చెందిన వేలాది రాయబారులు, జి-20 దేశాల్లోని వివిధ సంస్థల ప్రతినిధులు భారత్ విచ్చేశారు.

19. ఈ 75 రోజుల్లోనే.. జి-20 దేశాల మధ్య వివిధ రంగాలకు సంబంధించి 28 సమావేశాలు జరిగాయి.. అంటే ప్రతి మూడు రోజులకు ఒక సమావేశం.

20. మొన్నే ఎనర్జీ రంగానికి చెందిన సమావేశం జరిగింది. తాజాగా మిల్లెట్స్ కాన్ఫరెన్స్ జరిగింది.

21. బెంగుళూరులో జరిగిన ఏరో ఇండియా ఎక్జిబిషన్ లో ఒందకు పైగా దేశాలు పాల్గొన్నాయ్.

22. సింగపూర్‌తో UPI ద్వారా చెల్లింపుల లింకేజ్ జరిగింది.

23. ఈ 75 రోజుల్లోనే ఆపదలో ఉన్న టర్కీ కోసం ఆపరేషన్ దోస్త్ పేరుతో భారీ సాయం అందించాం.

24. భారత్-బంగ్లాదేశ్ మధ్య గ్యాస్ పైప్‌లైన్ మొదలైంది.

ఆ తరువాత కూడా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. మోదీ గారు ఇంకా ఇలా అన్నారు..

ప్రపంచం నివ్వెరపోయేలా.. "రోడ్‌రైల్‌పోర్ట్ & ఎయిర్‌పోర్ట్" లతో కూడిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తోంది భారత్..

భారత సంస్కృతి నేడు విశ్వ సంస్కృతి ఐంది. యోగా ఆయుర్వేద విశ్వవ్యాప్తమయ్యాయ్.

భారతీయ కళలు, సంగీతం, సినిమాలు ప్రపంచానికంతటికీ ప్రీతికారకమయ్యాయ్.

శ్రీ మిల్లెట్స్ ప్రపంచానికి ప్రియమైన ఆహారమయ్యాయ్.

అంతర్జాతీయ సౌరవిద్యుత్ కూటమి కాఒచ్చు.. ప్రకృతి విపత్తు నివారణకు ఏర్పాటు చేసిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాఒచ్చు.. ఈ భారతీయ ఆలోచనలు, సామర్థ్యం అంతా.. విశ్వ శ్రేయస్సు కోసమే.

అందుకే ప్రపంచం ముక్తకంఠంతో నినదిస్తోంది.. ఇవి భారతీయ క్షణాలు అని.

మన దేశం నుండి చోరీకి గురైన విగ్రహాలను ఆయా దేశాలే ముందుకొచ్చి మన చేతుల్లో పెడుతున్నాయ్. ఎందుకంటే వారికీ తెలిసింది.. ఆ విగ్రహాలకు దక్కవలసిన గౌరవమర్యాదలు భారత్‌లోనే సాధ్యమని. ఇవే భారతదేశ క్షణాలంటే. ఇదంతా ఆషామాషీగా జరగట్లేదు. మేం చేసిన వాగ్దానాలతో పాటు వాటి అమలు కూడా కళ్ళ ముందు కనిపిస్తోంది. అందువల్లే ఇదంతా సాకారమౌతోంది.

2014 కు ముందు వార్తా పత్రికల్లో.. "ఫలానా ఫలానా రంగంలో ఇంత అవినీతి జరిగింది.. ఫలానా ఫలానా నేత ఇంత దోచాడు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లెక్కారు.." ఇలాంటి హెడ్‌లైన్స్ చూసేవాళ్ళం.

అదే నేడు.. అవినీతికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యల వల్ల.. ఫలానా ఫలానా నేత అరెస్టయ్యాడు. ఫలానా ఫలానా పార్టీ రోడ్డెక్కింది.. ఇవే హెడ్‌లైన్స్.

ఇంతకు పూర్వం పలు పట్టణాల్లో జరిగిన బాంబ్ బ్లాస్టులు, నక్సల్ హింస హెడ్‌లైన్స్‌లో ఒచ్చేవి. నేడు అభివృద్ధికి చెందిన వార్తలే ప్రముఖ స్థానంలో నిలుస్తున్నాయ్.

నాడు.. పర్యావరణానికి చేటంటూ అనేక ప్రాజెక్టులు నిలిపివేసేవాళ్ళం. నేడు.. పర్యావరణహితంతో కూడిన అవే ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయ్.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం.. కోసూరు శ్రీను



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): సంకురాత్రి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ ఎస్ చంద్రశేఖర్ గౌరవనీయులైన భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకొని నేడు తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం విమానాశ్రయం నుండి కాకినాడకు వెళుతున్నప్పుడు మార్గం మధ్యలో నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నక్కపల్లి బిజెపి మండల అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు పార్టీ నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున చేరుకుని డాక్టర్ చంద్రశేఖర్ కు ఘన స్వాగతం తెలియజేశారు.

అనంతరం శాలువ కప్పి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటం బహుకరించి సత్కరించారు.

కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ చంద్రశేఖర్ ను సన్మానించడం చాలా ఆనందదాయకం అని ఈయన సేవలు చాలా అమూల్యమైనవని ఆయన యావదాస్తిని ట్రస్ట్ కి విరాళంగా ఇచ్చి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మీగడ సత్తిబాబు, పోలినాటి నానాజీ, కర్రి వెంకట సత్యనారాయణ, పక్కుర్తి అప్పలరాజు, నున్న నూకేష్, మీసాల ఉమామహేశ్వరరావు చోడుపిల్లి అప్పలరాజు, బాలం శివకృష్ణ గొర్ల శ్రీను, బి రాంబాబు, అడ్డూరి భూషణం, తిరుపతి రాము,కర్రి వాసు, దార్ల శ్రీను, కోనేటిసురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణకు డాక్టర్ డిడి నాయుడు సూచనలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 2023 క్షయ వ్యాధిని అంతమొందిద్దాం అన్న నినాదం తో క్షయ వ్యాధి ప్రాణాంతకవ్యాధి కాదని దానికి నివారణోపాయాలు కలవని డాక్టర్ డిడి నాయుడు తెలిపారు.ఇది ఒక మైకో ట్యూబర్ క్యులే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది శరీరం లో ఊపిరితిత్తుల లోనే కాకున్నా వెన్నుపూస, జీర్ణాశయం, మెదడు, కిడ్నీలు, బిడ్డ సంచి, ఎముకలు మొదలగు శరీర.అవయవాలలో రావచ్చు .దీనికి సకాలం లో చూసుకుంటే 6 నెలల కాలం లో మందులు తీసుకోవడం ద్వారా తగ్గించుకోవచ్చు, దీర్ఘకాలంగా బాధ పడుతున్నావారు 18 నెలలు మందులు వాడితే సరిపోతుందని అన్నారు. గవర్నమెంట్ ఫ్రీ మెడికేషన్ మందులు కూడా సరఫరా చేస్తున్నారని అన్నారు .దీని లక్షణాలు బరువు తగ్గడం ,ఛాతీలో నొప్పి కెళ్ళలో రక్తం పడటం,ఆకలి తగ్గడం. తరచూ. జ్వరం రావడం.ఈ లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ ని సంప్రదించి తగు పరీక్షలు చేసుకుని మందులు వాడితే సరి పోతుంది. వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి పౌష్టిక ఆహారం పాలు గ్రుడ్లు, ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి తో బాధపడేవారు ఇంట్లో మిగతావారికి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, బాగా గాలి వెలుతురు ఉన్న గదిలో విశ్రాంతి తీసుకోవాలి మాస్క్ ను ధరించాలి అని చెప్పారు .ఈవిధమైన జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదని డాక్టర్ నాయుడు వివరించారు.

## భవిష్యత్ టీడీపీదే : బోండా జగన్నాథం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ఎమ్మెల్సీలు విజయం సాధించటం పట్ల టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది.అధికార పార్టీ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వం పై వ్యతిరేకంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గా పంచుమర్తి అనురాధ విజయం సాధించటం తో రాష్ట్రమంతా టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 87 వార్డు లో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్ పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ డాన్సులు చేశారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, సెక్రెటరీ సత్తిబాబు, జిల్లా సెక్రెటరీ కళ్లేపల్లి శ్రీనివాస్, కన్నారావు, కనితి అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, రాజేంద్ర, పివిఎన్. మూర్తి, అప్పలనాయుడు, వర్రీ రాంబాబు, భాగ్య లక్ష్మి, అప్పారావు, కనక సత్యం,వర్రె అప్పారావు, హనుమంతు, కడుపుట్ల శ్రీను, అచ్చు బాబు, కాండ్రేగుల శ్రీను, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పంటలు నష్టపోయిన ఆవ ఖండం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ఆవకండంలోకొద్దిపాటి వర్షాలు కురిసినా మున్సిపల్ డ్రైనేజీ కాలువల ద్వారా వచ్చిన నీరు నేరుగా ఆవఖండం భూములలో ప్రవేశించి ఉద్యానవన పంటలకు పూర్తి నష్టం జరుగుతుందని అనకాపల్లి వ్యవసాయ దారుల సంఘం ఉపాధ్యక్షుడు విల్లూరి పైడారావు అన్నారు .ఆవకండంలో సుమారు 300 ఎకరాలలో రైతులు టమోటా సాగు చేస్తారని ఎకరాకు 35 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ అకాల వర్షాల వలన మున్సిపల్ డ్రైనేజీ వాటర్ ఆవకండంలో కి రావడంతో పంట నీటమునిగి టమాటా రైతులు పూర్తిగా నష్టపోయారని నష్టం విలువ సుమారు కోటీ యాభై లక్షల వరకు ఉంటుందని పైడారావు తెలిపారు

ఉద్యానవన శాఖఅధికారులకు ఈ విషయం పైడారావు తెలియ చేసిన పిమ్మట జిల్లా ఉద్యానవనాధికారి ప్రభాకర్ ఉద్యానవన శాఖ ఏవోలావణ్య నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. దీనిపై నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలియపరిచారు

టమాటా పండించేరైతులలో ఎక్కువమంది పాయకారీ రైతులే ఉన్నారని వారికి న్యాయం జరిగే విధంగా నివేదిక తయారు చేయాలని అధికారులను పైడారావు కోరారు.

ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి రంగాచారి విస్తరణాధికారులు గణేషు, శ్రీను రైతులు కర్రి మోది నాయుడు పరదేశి నాయుడు కొణతాల శ్యాము కర్రి నూకరాజు ,కొణతాల ఉమామహేశ్వరరావు, పాలిమేర శ్రీను అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలోనే సాగుదార్లకు పట్టాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గిరిజనులు సాగు చేసుకుంటున్న భూమి ప్రభుత్వ భూమి అయితేనే పట్టాలు ఇవ్వడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ సదరు సాగు చేసుకుంటున్నా వారికి ఇతరత్రా భూమి ఉండకూడదన్నారు. రికార్డులను పరిశీలించగా చీడికాడ మండలం కోనాం శివారు కొత్త వీధి గ్రామం గ్రామంలో ఉన్న 289 సర్వే నంబరు లో 29.86 సెంట్ల భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం రైతు వారి మెట్టు భూమిగా నమోదయిందని చెప్పారు. సదరు భూమిలో భూ నియంత్రణ చట్టం ప్రకారం 7.22 భూమిని ప్రభుత్వానికి దఖలు పరిచి నట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న వారికి ప్రభుత్వ భూమికి మాత్రమే పట్టాలు ఇవ్వగలమన్నారు. జిరాయితీ పట్టా కాబట్టి కౌలుదారులకు ఎటువంటి హక్కు ఉండదన్నారు.

జిల్లాలో ప్రారంభించిన ఫేస్-1 రీ సర్వే 147 గ్రామాలలో పూర్తయిందని, మరో 100 గ్రామాలలో సర్వే జరుగుతోందని తెలిపారు. డ్రోన్ సర్వే దాదాపు పూర్తయింది అన్నారు.430 మంది సర్వేయర్లు పనిచేస్తున్నారని చెప్పారు. అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే సరి చేస్తామని చెప్పారు. జిల్లాలోని అనకాపల్లి అచ్యుతాపురం సబ్బవరం పరవాడ ప్రాంతాలలో ప్రభుత్వ భూ ఆక్రమణలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సాగుదారులు పేదవారైతే వారికి న్యాయం చేస్తామని, ధనవంతులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేవాదాయ భూముల చట్టం వేరుగా ఉందని, స్వయంగా చర్యలు తీసుకోలేమని ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

## అమ్మవారి ఆలయ మార్గం క్లీన్ చేయించిన కార్పొరేటర్ శ్రీనివాస్




పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం శ్రీ శ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా గుడికి వెళ్లే రహదారిని కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ శుక్రవారం జెసిబి తో .క్లీన్ చేయించారు. గుడికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా మరియు పరదేశమాంబ అమ్మవారి పండగ అనుపు మహోత్సవ మార్గం పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాసరి రామారావు, నర్సింగరావు, రమణ, నూకరాజు, పివిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో ఎల్ఈడి లైట్లు ప్రారంభించిన సర్పంచ్ అప్పలనాయుడు



పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ లో ముఖ్యమంత్రి వై.ఎస జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగన్నన్న కాలనీలో మౌలిక సదుపాయాలలో భాగంగా ఎల్ఈడి వీధి లైట్లును సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు చేతులు మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ లో విధి లైట్లు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారని, గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, పట్టణాలతో సమానంగా విద్యుత్తు, విధి దీపాలు గ్రామంలో కూడా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బండారు రామారావు, సీనియర్ నాయకులు పైల హరీష్ ,పైల పైడింనాయుడు, పైల సన్యాసినాయడు , లైన్ మేన్ బండారు శ్రీను , లోకేశ్వరరావు , సన్యాసినాయడు , ములకలపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.


## బొద్దపువాని పాలెంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం బొద్దపువానిపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నూతన విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు అమ్మవారి దర్శనం చేసుకుని ఆలయం వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్నసమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అట్ట సన్యాసి అప్పారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యాపు చిన్న, తెలుగు యువత అధ్యక్షుడు పైలా చిన్నఅక్కునాయుడు, మేడిశెట్టి బాలాజీ, మంత్రి గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే

### శ్రీ నూకాంబిక అమ్మవారిపై డాక్యుమెంటరీ చిత్రం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రోహి క్రియేషన్స్ బ్యానర్ పై అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారిపై అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శుక్రవారం స్థానిక నోకాంబిక అమ్మవారి ఆలయ ఆవరణలో ఈ చిత్రానికి మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ చిత్రానికి బొడ్డేడ శంకరరావు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ డాక్యుమెంటరీకి నిర్మాతలుగా భవ్యశ్రీ డెవలపర్స్ కాండ్రేగుల నాయుడు , మళ్ల జగ్గప్పారావు , పీలా జ్యోతి వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువనేత దాడి జైవీర్ , ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, పీలా రాంబాబు, పివి రమణ , పీలా శ్యామ్ , మళ్ల సురేంద్ర, మళ్ల రాజు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ మహమ్మారి పట్ల జాగ్రత్త వహించాలి: జేసీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): క్షయ (టిబి) మహమ్మారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం మీదుగా స్థానిక ఎన్ జి ఓ హోమ్ వరకూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్జీఓ హోమ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ మాట్లాడుతూ క్షయ అనేది గాలి ద్వారా వ్యాపించే ఒక అంటువ్యాధని, కోవిడ్ తో పాటూ క్షయ రోగం కూడా ఇబ్బంది కలిగించే సమస్యన్నారు. ప్రస్తుతం దేశంలో కోవిడ్ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని తెలిపారు.వాటి తో పాటూ క్షయ కేసులు ఇంకా ఉన్నాయని పేర్కొన్నారు. 2025 నాటికి టీబీని పూర్తిగా అంతం చేయాలని ఆరోగ్యశాఖ లక్ష్యంగా పెట్టుకుందని, క్షయ అనేది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేసే ఒక వ్యాధని, కోవిడ్-19 తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి సంక్రమించే అంటువ్యాధని వివరించారు. వ్యాధి సోకిన వ్యక్తి నుండి గాలిలో విడుదలయ్యే తుంపర్ల ద్వారా ఇది ఎక్కువగా సంక్రమిస్తుందన్నారు.రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు లేదా కేవలం మాట్లాడినప్పుడు కూడా వారికి సమీపంలో ఉండే వేరే వ్యక్తికి సోకే ప్రమాదముందని తెలిపారు.

ఇది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల సంభవిస్తుందని, ఈ బ్యాక్టీరియా సాధారణంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుందన్నారు.బ్యాక్టీరియా శరీరంలోని మూత్రపిండాలు, వెన్నెముక, మెదడు వంటి ఇతర భాగాలపైనా తీవ్రమైన ప్రభావం చేస్తుందని వివరించారు. వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తుడు చికిత్స తీసుకోకపోతే వ్యక్తి మరణానికి కూడా దారితీయవచ్చని పేర్కొన్నారు.కొన్ని సందర్భాల్లో క్షయ బాక్టీరియా సోకిన ప్రతి ఒక్కరూ జబ్బుపడరని,రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మాత్రమే క్షయ (టిబి) బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు పైగా తీవ్ర దగ్గు తో బాధపడటం. ఛాతీలో నొప్పి, కఫంతో కూడిన దగ్గు,శ్లేష్మంలో రక్తం, అలసట లేదా బలహీనత,ఆకలి లేకపోవడం,బరువు తగ్గడం,చలి, జ్వరం తో బాధపడుతున్న వారు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సంబంధిత డాక్టర్ ని సంప్రదించాలని సూచించారు.క్షయవ్యాధికి చికిత్స

క్షయయాంటీబయాటిక్స్తో చికిత్స చేసి,తగ్గించే అవకాశం ఉందన్నారు. ఎక్కువకాలం మందులు ఉపయోగించాలని, క్షయవ్యాధి (టి బి ) చికిత్సలో సాధారణంగా 6 నెలలు యాంటీబయాటిక్స్ తీసుకోవాలని పేర్కొన్నారు.చికిత్స సమయంలో ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదని, ఇంటి వద్దే ఉండి మందులు వాడుతూ,వ్యాధిని నయం చేసుకోవచ్చని సూచించారు.రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారం తీసుకోవడం వలన మరింత వేగంగా ఈ వ్యాధి నుంచి కోలుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్: బగాది జగన్నాధం,జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ ఏ. శ్యామ్ కుమార్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై.వివేక్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ శేషగిరిరావు, ఛాతీ వైద్యులు డాక్టర్ దుర్గా ప్రసాద్, ధవళ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాలకు మించి దగ్గు వస్తే పరీక్ష తప్పనిసరి



విజయనగరం: క్షయ వ్యాధి నియంత్రణలో ప్రజా భాగస్వామ్యం అవసరమని, అవగాహన ఏర్పరచుకోవటం ద్వారా సంపూర్ణంగా నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు వస్త తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సం సందర్భంగా జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి చేపట్టిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యాధి లక్షణాలపై అవగాహన పెంచుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత వైద్యుల సూచనలు పాటించాలని, తగిన మోతాదులో మందులు తీసుకోవాలని హితవు పలికారు. రోగులకు ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందుతాయని దానిలో భాగంగానే ఉచితంగా మందులు, ఆహారం అందిస్తున్నామని తెలిపారు.

టీబీ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత నిర్లక్ష్యం వహించకుండా వైద్యులు సూచించిన మందులు పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. అలాగే కొంతమంది దాతల సహకారంతో క్షయ వ్యాధి బారిన పడిన రోగులకు ఆహారం అందిస్తున్నామని, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామని మిగిలిన దాతలు కూడా ముందుకు వచ్చి వారికి తోచినంత సహాయం చేయాలని కలెక్టర్ సూర్యకుమారి విజ్ఞప్తి చేశారు.

కలెక్టరేట్ నుంచి సర్వజన ఆసుపత్రి వరకు ర్యాలీ

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా టీబీ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ సర్వజన ఆసుపత్రి మీదుగా డీహెం%డ%హెచ్వో కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఎస్.వి. రమణ కుమారి, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం అధికారి డా. రామేశ్వరి ప్రభు, జిల్లా సమన్వయ అధికారి(టీబీ కంట్రోల్) కుమార్, ఇతర వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, వివిధ కళాశాలల నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. ముందుకు సాగారు. టీబీ అంతం.. మా పంతం, డాట్స్ చికిత్స తీసుకొండి క్షయ నుంచి విముక్తి పొందండి అనే పలు నినాదాలతో ర్యాలీ ముందుకు సాగింది.

# పిల్లలు, గర్భిణీలు అంగన్వాడీ కేంద్రంలోనే తినాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పిల్లలు, గర్భిణీలు సంపూర్ణ పోషణ క్రింద ఇస్తున్న పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రంలోనే తినాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్ర వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో రక్త హీనతతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా తగ్గాలని అందుకు అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన కేంద్రాలు కావాలని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో రక్త హీనతతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు, తక్కువ బరువు ఉన్న చిన్నారులను ఇప్పటికే గుర్తించడం జరిగిందని వారందరికీ కేంద్రంలోనే ప్రతి రోజూ పౌష్టికాహారం ఇచ్చి అచ్చటనే తినేటట్లు చేయాలని ఆయన ఆదేశించారు. తద్వారా రక్త హీనత తగ్గగలదని, పిల్లలు బరువు పెరగగలరని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో హాజరై ఆహారం తీసుకున్న వారి హాజరు విధిగా వేయాలని ఆయన ఆదేశించారు. ఇందులో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెన్షన్ చేస్తామని ఆయన తెలిపారు. సీతంపేట, కురుపాం, భద్రగిరి, పార్వతీపురం ప్రాజెక్టుల పరిధిలో పిల్లలు, గర్భిణీల హాజరు తక్కువగా ఉందని దీనిపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.

**ఆర్.సి.హెచ్ ఐడి మ్యాప్ చేయాలి**

పునరుత్పత్తి, చిన్నారుల ఆరోగ్య గుర్తింపు (ఆర్.సి.హెచ్ ఐడి) కార్డు ఈ నెల 25 నాటికి మ్యాప్ చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఒక్క కేసు కూడా పెండింగ్ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల ఆధార్ అప్ డేట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఆధార్ అప్ డేట్ ను శని వారం నాటికి పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి తదితరుల పాల్గొన్నారు.

# పేదల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న నిబంధనలను అనుసరిస్తూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సూచించారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ద్వారా 5 నుంచి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలు



కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు, భూమి లేని పేదలు, దివ్యాంగులు, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన పిల్లలు ఉచిత ప్రవేశాలు పొందవచ్చని సూచించారు. www.cse.ap.gov.in/RTE వెబ్ సైట్ ద్వారా గానీ లేదా గ్రామ, వార్డు సచివాలయాల్లో సంప్రదించి ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఏమైనా సందేహాలున్నా.. సహాయం కావాలన్నా ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 14417, హెల్ప్ లైన్ నంబర్ 95026 66864లను సంప్రదించవచ్చని సూచించారు.

# మూడు వారాల్లో గృహ నిర్మాణాలు పూర్తి కావాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మూడు వారాల్లో నిర్దేశిత గృహ నిర్మాణాలు పూర్తి కావాలని జిల్లా నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటికే 8,916 గృహాల నిర్మాణం పూర్తి అయ్యాయని, మిగిలిన గృహాలు పూర్తి కావడానికి బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్.సి స్థాయిలో ఉన్న గృహాలు, సొంత స్థలాల్లో నిర్మాణాలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. నిర్మాణాలు చేయుటకు రోజు వారి చేసే పనులు ముందుగా తయారు చేసి లబ్దిదారులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని డి.ఆర్.డి.ఏ, మెప్మా అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. నిర్మాణానికి, నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే విద్యుత్ స్తంభాలు వేసిన ప్రాంతాల్లో తక్షణం విద్యుత్ సరఫరా కల్పించాలని ఆయన ఆదేశించారు. స్తంభాలు వేయకపోతే వెంటనే వేసి విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని ఆయన అన్నారు. సాలూరు నెలిపర్తి లే అవుట్ లో తక్షణం స్తంభాలు వేయాలని ఆయన స్పష్టం చేశారు. అంతర రహదారులు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇంజినీరింగ్ సహాయకులు తమ వద్ద గల గృహ నిర్మాణ జాబితాలో గృహాలను త్వరగా పూర్తి చేయుటకు ప్రతి రోజూ పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పిస్తే మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

పాలకొండ, సాలూరు, పార్వతీపురం మునిసిపాలిటీ ప్రాంతాల్లో తాత్కాలికంగా నీటి కనెక్షన్లు ఇచ్చామని ప్రజా ఆరోగ్య శాఖ డిఇ కె.జి.ఎన్.నరసింగ రావు చెప్పారు.

ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ కార్యనిర్వహణ ఇంజనీర్ రమేష్, మునిసిపల్ కమీషనర్లు జె.రామ అప్పల నాయుడు, హెచ్. శంకర రావు, ఎస్. సర్వేశ్వర రావు, ఇపిడిసిఎల్ ఇంజినీరింగ్ అధికారులు గోపాల కృష్ణ, కె.వి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలు విడనాడాలి




పాడేరు, (విశాఖ సమాచారమ్): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిందని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష వేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజలకి మేలు చేసే విధంగా పనిచేయటం లేదని అధికారం లోకి వచ్చిన దగ్గరనుంచి కూడా ప్రతిపక్షాలపై కక్ష సాధింపు ద్వారానే కొనసాగిస్తుందని భారత దేశంలో ఈ రోజు వరకు కూడా చరిత్రలో కనివి నేర్పిన కక్ష సాధింపు కి పాలపడుతుందని ఆరోపించారు ఇదే పరిస్థితి కొనసాగితే తగిన బుద్ధి చెప్పడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు అదే సందర్భంలో ఈ దేశ ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు రాహుల్ గాంధీ పై భయంతో తప్పుడు కేసులు బనాయానికి శిక్ష పడే విధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిందని ఇంత నిచనికి దిగజారిపోయారని అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వ పెద్ద ల్లారా ఈ దేశ ప్రజలు మీరు చేస్తున్నటువంటి అకృత్యాలను గమనిస్తున్నారని మర్చి పోవద్దని హెచ్చరించారు.

# ఘనంగా అభయ గణపతి వార్షికోత్సవం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి, సాలిపేట గ్రామంలో అభయ గణపతి ఆలయం 4 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం లో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు బాదరు బాలరాజు, ఆలయకమిటీ అధ్యక్షులు వానపల్లి గణేష్, కార్యదర్శి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ పూర్తి

### ఓటు హక్కు వినియోగించుకున్నజోగారావు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల సంఘం చెప్పిన సమయానికి కంటే ముందే ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికలో పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు తన ఓటును వేయడం జరిగింది. సాయంత్రం మూడు గంటల వరకు ఓటు వేసే ఛాన్స్ ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలంతా ముందుగానే వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి హడావుడి లేకుండా ప్రశాంతంగా సాగిపోయింది ప్రక్రియ. 175 మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. వివిధ కారణాలతో వివిధ రోజులుగా సభకు దూరంగా ఉంటున్న వాళ్లు కూడా నేడు అసెంబ్లీకి వచ్చి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేశారు. అలాంటి వారిలో ఒకరు గంటా శ్రీనివాసరావు అయితే రెండో వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు.

## పలు గ్రామాల్లో ఉగాది పురస్కరించుకొని పంచాంగ శ్రవణం



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామ గ్రామాన పంచాంగ శ్రవణ కార్యక్రమాలు బుధవారం సందడిగా జరిగాయి. రావికమతం శివపంచాయతన ఆలయం లో జెడ్ కొత్తపట్నం, కంచు గుమ్మల, మత్స్యవానిపాలెం వమ్మవరం,ధర్మవరం గ్రామాల్లో సందడిగా పంచాంగ శ్రవణ కార్యక్రమలను గ్రామ పురోహితులు వేపా ధర్మ ఫణి నిర్వహించారు శ్రీ శోభ కృత్ నామ సంవత్సరం బాగానే ఉంటుందని అర్చకులు తెలిపారు. ఆదాయం వ్యయం రాజపూజ్యం గూర్చి ఒక్కొక్కరికి వివరించారు. ఉగాది సందర్భంగా అంతా కొత్త బట్టలు ధరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఉగాది మంచి రోజు కావడంతో పలు గ్రామాల్లో నూతన వ్యాపారాలు, పొలం పనులు ప్రారంభించారు.

## ఘనంగా శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ఠ



అనకాపల్లి. (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా, ఎస్ కోట, గవరపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టను అనకాపల్లి వైసీపీ పార్ల మెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ ని ఆలయ కమిటీ సభ్యులు శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ మాట్లాడుతూ విజయనగరం గవరపాలెం గ్రామంలో ప్రజలను ఈ విధంగా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, మరికొద్ది రోజుల్లో శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవడానికి ముందుగా రామాలయ విగ్రహ ప్రతిష్ట ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో రామాలయాన్ని నిర్మించడం ద్వారా ప్రజలకు శ్రీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాతలను అభినందించారు. ఆలయ నిర్వాహకులు రత్నాకర్ని శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసెట్టి బాబ్జి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిల్పర శెట్టి బాబి, జగన్నాథ్ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి ఈశ్వర రావు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఈదురు గాలులకు పలుచోట్ల విద్యుత్ స్తంభాలు చెట్లు ధ్వంసం



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో ఈదురు గాలులతో కురిసిన వర్షానికి మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్, ఎలక్ట్రికల్ స్తంభానికి రోడ్డు మధ్యలో చెట్లు వైర్లపై విరిగిపడడంతో ఎలక్ట్రికల్ స్తంభాలు వైర్లు తెగి పడడంతో వాహన చోద కులకు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అదేవిధంగా మండలంలో రావికమతం జడ్పీ హైస్కూల్ ఎదుట గర్నికం చిన్నపాచిల తదితర గ్రామాలలో ఈ వర్షానికి చెట్లు పూర్తిగా విరిగిపడ్డాయి.అదేవిధంగా జీడి,మామిడి తోటలలో కాసిన పంటల సైతం ఈదురుగాలులు వర్షాలు పూర్తిగా రైతును నాశనం చేశాయి.

# మహిళలూ ... ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వద్దు



పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రపంచంలోనే అత్యంత పటిష్టమైన వ్యవస్థ స్వయం సహాయక సంఘాలని, అటువంటి పటిష్టమైన సంఘాలలో ఉన్న మహిళలూ... ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వద్దని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ సూచించారు. శుక్రవారం ప్రపంచ చిరు ధాన్యాల మహోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక కాఫీ హౌస్ లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల వంటల ప్రదర్శనను జేసి, సబ్ కలెక్టర్లతో తిలకించిన ప్రాజెక్ట్ అధికారి చిరు ధాన్యాలతో చేసిన వంటకాలు రుచి చూసారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల స్వయం సహాయక బృందాలు చిరు దాన్యాలతో తయారు చేసిన సుమారు 55 రకాల వంటకాలు ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సును ఉద్దేశించి మాట్లాడిన పిఒ ప్రతి మండలంలో కనీసం వంద కొత్త సంఘాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి అర్హత గల సంఘ సభ్యురాలు రుణాలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల స్త్రీ తీసుకున్నంత శ్రద్ధ ఎవరూ తీసుకోరని, ఒక స్త్రీ శ్రద్ధ వహిస్తే కుటుంబం అంతటికీ ఆరోగ్యం లభిస్తుందని, తద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని వివరించారు. మైదాన ప్రాంతం వారు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపిస్తున్న ప్రస్తుత తరుణంలో గిరిజన ప్రాంతీయులు చిరు ధాన్యాన్ని మాని ధాన్యం వైపు మొగ్గు చూపటం భాదాకరమని, గిరిజన ప్రాంతాలలో సాంప్రదాయ పద్ధతిలో పండించే చిరు ధాన్యాలలో పోషక విలువలు ఎక్కువగా ఉన్నందున మహిళా సంఘాల ప్రతినిధులు ప్రతి సమావేశంలో చిరు ధాన్యాలు, ఆరోగ్యం గూర్చి మొదటి అజెండాగా చర్చించాలని కోరారు. అనారోగ్యంతో జరగరానిది జరిగితే అధికారులను భాద్యులను చేయటం సరికాదని, అధికారులతో పాటు ప్రజలు కూడా భాద్యత వహించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లాలో రక్త హీనత, సికిలిసెల్ అనీమియా, తలసేమియా లాంటి వ్యాధులు ఉన్నందున మరింత జాగ్రత్త అవసరమన్నారు. ఇటీవల 56 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తే సుమారు ఐదు వేలు పాజిటివ్ గా ప్రాధమికంగా నిర్ధారించటం జరిగిందని, ఇటువంటి వాటికి గిరిజనులలో అవగాహనా లోపమే కారణమని పిఒ తెలిపారు. అందుకు మేనరిక వివాహాలు, మద్యపానం, అర్థ పొగ, నిల్వ మాంశం, తదితర కారణాలున్నాయని, మహిళలు అవగాహనతో ముందుకు వెళ్తే వారి ఆరోగ్యంతో పాటు కుటుంభ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విశ్లేషించారు. చిరు ధాన్యాల వ్యాపారం కోసం విశాఖపట్నం లో స్థలం అడిగామని, అక్కడ 40 నుండి 50 ఆదివాసీ రైతు అవుట్ లెట్లు ఏర్పాటు చేసి ఇక్కడ ఆర్గానిక్ గా పండే చిరు ధాన్యాలను అమ్మటం ద్వారా గిరి రైతులు లబ్దికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా చిన్న చిన్న కాంట్రాక్టు పనులు స్వయం సహాయక బృందాలకు అప్పగించి నాణ్యవంతంగా నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటామని పిఒ తెలిపారు.

సంయుక్త కలక్టర్ జే. శివ శ్రీనివాసు మాట్లాడుతూ, రానున్న కాలంలో చిరుదాన్యాలకే అధిక ప్రాదాన్యమున్నందున, గిరిజనులు చిరు ధాన్యాల సాగును విస్తరించాలని సూచించారు. మన ప్రాంతంలో పూర్తీ ఆర్గానిక్ పంటలు పండిస్తున్నందున వాటిని అధిక ధరకు అమ్మి లాభ పడవచ్చని, ఐతే పండించిన రైతు తన ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని తన కుటుంభ సభ్యులకు సరిపడా ఉంచుకొని మిగిలినవి మాత్రమె అమ్మాలని, అందుకు అవసరమైన విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. జిల్లాలో రక్త హీనత అధికంగా ఉన్నందున గ్రామ స్థాయి సమావేశాలలో కూడా ఆరోగ్యం, చిరు ధాన్యాల వాడకంపై విస్తృతంగా చర్చించాలని సూచించారు. ప్రభుత్వం కూడా ఇటీవల చిరుదాన్యమైన రాగి జావను పాటశాల విద్యార్థులకు అందిస్తోందని, అదేవిధంగా రేషన్ షాపులలో కూడా బియ్యం బదులు చిరు ధాన్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ చిరుధాన్యాల వినియోగం మహిళల ద్వారా ముందుకు తీసుకు వెళ్లాలని, తద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా సబ్ కలక్టర్ వి. అభిషేక్, జిల్లా వ్యవసాయాదికారి బిఎస్ఎస్ నంద్, డీఆర్డిఎ పిడి మురళి తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రవి తేజ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్. దేవి, 22 మండలాల సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఆసుపత్రిలో డాక్టర్లు అవతారమెత్తిన స్వీపర్లు



పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం జిల్లా ప్రధాన కేంద్రం పాడేరు జిల్లా కొత్త ఆసుపత్రిలో గల కొంతమంది సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించక పోవడం వలన స్వీపర్లు డాక్టర్లు అవతారమెత్తి వైద్యం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో గిరిజనులు రకరకాల వ్యాదుల బారిన పడి మరణిస్తున్నారు. ముఖ్యంగా పసి పిల్లలు మరణిస్తున్నారనే విషయం అందరికీ తెలిసిందే, అలాగే కొన్ని మరణాలకు కారణం వైద్యులు నిర్లక్ష్యం అనే ఆరోపణలు వస్తున్నాయి. ఆరోపణలు కాదు వాస్తవమే దీనికి నిదర్శనం పైన వున్న ఫోటోలు వీడియోలు చూస్తే తెలుస్తుంది.ఈ ఫోటోలో వున్న ఆమె పాడేరు జిల్లా ఆసుపత్రిలో స్వీపరుగా విధులు నిర్వహిస్తుంది.దీనికి తోడు వైద్యులకు ధీటుగా వైద్యం కూడా చేస్తుంది.ఈమె చేసే సేవ కోసం జిల్లా గిరిజన సంఘం నాయకుడు క్రిష్ణారావు మాట్లాడుతూ వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వెళ్తే ముందుగా రక్త పరీక్షలు చేస్తారు వ్యాధిని గుర్తించి ఇంజక్షన్లు వేస్తారు.ఈ రెండు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా చేయాలి లేకుంటే ప్రాణాలు కోల్పోయిన ఆశ్చర్యం లేదు ఎందుకంటే ఇంజక్షన్లు చేసేటప్పుడు సీరంజిలో కాస్త గాలి వున్న ప్రాణాలకు ప్రమాదమనే విషయం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తెలుసు అయినా వీళ్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు జాప్యం చేస్తున్నారంటే దీని వెనుక ఆంతర్యం ఏమిటనేది ఆసుపత్రికి చెందిన అధికారులే సమాధానం చెప్పాలి స్వీపర్లు డాక్టర్లు అవతారం ఎత్తడం వలన ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రతకు దూరం అవుతుంది నిజమా కాదా అనేది వీడియోలో కనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ జిల్లా ప్రధాన కేంద్రం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపర్లు డాక్టర్లు అవతారం ఎత్తడం వాస్తవం దీని వలన గిరిజనులు ప్రాణాలకు ప్రమాదమనేది వాస్తవం పోతే గిరిజనులే కదా పోతరనే విధంగా నిర్లక్ష్యం చేయడం వాస్తవం ఇన్ని వాస్తవాలు నేడు గిరిజనులు అందరికీ కళ్ళకు కట్టీనట్లుగా కనిపిస్తుంది మరీ జిల్లా అధికారులకు కనిపిస్తుందా లేదా అనేది వేచి చూడాలి.నేడు మనం చూస్తున్నాము ప్రక్కన రక్త పరీక్షలు చేసేవారు వున్నప్పటికీ వారు చేయాల్సిన పనులు స్వీపర్లు చేస్తున్నారు ఏమైన తేడా వస్తే గిరిజనులు ప్రాణాలు కోల్పోయే అవకాశం మెండుగా వుంది ఇది చట్టరీత్యా నేరం అనేది వాస్తవమే నేరుగా కనిపిస్తున్న ఈ సంఘటన మరియు ఈ సమస్యపై జిల్లా వున్నతాధికారులు దృష్టి సారించి తక్షణమే సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటారా లేదా సమస్య గాలికి వదిలేసి గిరిజనులే కదా వారు ఎలా పోతే మనకెందుకులే అనుకొని గిరిజనులను చులకన భావంతో చూస్తూ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకునే విషయంలో జాప్యం చేస్తారా లేక గిరిజనులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వీరిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేస్తారా అనేది ప్రశ్నార్ధకంగా మారింది.ఏది ఏమైనప్పటికీ జిల్లా ప్రధాన కేంద్రంలో గల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వారు ఇష్టానుసారంగా వ్యవహరించడం నిజంగా సాహసమనే చెప్పుకోవాలని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విమర్శలు కాదు వాస్తవమే కారణం వీళ్లు తమ విధులు సక్రమంగా చేయకపోవడమే కారణమని చెపుతూ జిల్లా ఆసుపత్రిలోనే ఇలా వుందంటే మారుమూల ప్రాంతాల్లో గల ఆసుపత్రిలు తీరు ఆలోచన చేస్తే భయాందోళనగా వుందని గిరిజనులు అంటున్నారు.

# ఎస్సి, ఎస్టి, బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయింపు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఉచిత నిర్భంధ విద్యాహక్కు చట్టం క్రింద ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఎస్సి, ఎస్టి, బలహీన వర్గాలు, ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయింపు క్రింద 2023-24 విద్యా సంవత్సరానికి 1వ తరగతి లో విద్యార్ధుల ప్రవేశం కొరకు అర్హులైన కుటుంబాలు ఏప్రియల్ 10వ తేదీ లోపున విద్యాశాఖ వెబ్ సైట్ http://cse.ap.gov.in ద్వారా ధరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఒక ప్రకటనలో కోరారు.

ఈ మేరకు ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో (IB/ICSE/CBSE/State Syllabus) 25 శాతం సీట్లలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాలకు (అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధిత పిల్లలు, దివ్యాంగులు) చెందిన పిల్లల కోసం 5 శాతం సీట్లు, ఎస్సీ లకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బలహీన వర్గాలు (బిసి, మైనారిటీ, ఓసి) చెందిన పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించడం జరిగిందన్నారు.

బలహీల వర్గాలకు చెందిన పిల్లల కుటుంబ వార్షిక ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాలలో 1,20,000/- రూపాయలు గాను, పట్టణ ప్రాంతాల్లో 1,44,000/- రూపాయలు గాను అర్హతగా నిర్థేశించారని తెలిపారు.

IB/ICSE/CBSE సిలబస్ అనుసరించే పాఠశాలల్లో ప్రవేశం కోరే విద్యార్థి 1.4.2023 నాటికి, స్టేట్ సిలబస్ అనుసరించే పాఠశాలల్లో ప్రవేశం కోరే విద్యార్థి 1.6.2023 నాటికి 5 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని తెలిపారు.

అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ నివాస ప్రదేశానికి 1 నుండి 3 కిమీ దూరంలో గల ప్రయివేట్ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి 1వ తరగతిలో తమ పిల్లల ప్రవేశానికి పైన తెలిపిన వెబ్ సైట్ ద్వారా ఏప్రియల్ 10వ తేదీ లోపున రిజిష్టర్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

గ్రామ, వార్డు సచివాలయ డేటా ప్రకారం విద్యార్ధుల అర్హత నిర్ధారణ ప్రక్రియను ఏప్రియల్ 13 నుండి 17వ తేదీ వరకూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రియల్ 18వ తేదీన లాటరీ ద్వారా మొదటి విడత సీట్ల కేటాయింపు చేసి 19వ తేదీ నుండి 25వ తేదీ వరకూ ప్రవేశాలను ధృవీకరిస్తారన్నారు. తదుపరి ఏప్రియల్ 29వ తేదీన రెండవ విడత సీట్ల కేటాయింపు లాటరీ నిర్వహించి మే 1వ తేదీ నుండి 5వ తేదీ వరకూ విద్యార్థుల ప్రవేశాలను ధృవీకరిస్తారని తెలిపారు.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు తమ దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయంలో గాని, మండల విద్యాశాఖాధికారి కార్యలయంలో గాని సంప్రదించాలని, అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు.

# జాతీయ క్షయవ్యాధి దినోత్సవం



బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం వద్ద ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిక్కవోలు మండల వ్యవసాయసలహా మండలి చైర్మన్ నల్లమిల్లి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ బుంగా రామారావు మరియు పంచాయతీ సెక్రటరీ మల్లేశ్వర రావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా నల్లమిల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు సమకూర్చినదని, ఎవరికైన దగ్గు తగ్గకపోవడం,ఛాతీ నొప్పి ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. టి.బి వ్యాధి గాలితో సోకే అంటు వ్యాధి అని, అందువలన అనుమానం ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకుని తగిన మందులు వాడాలని అన్నారు.గ్రామ సర్పంచ్ బుంగా రామారావు మాట్లాడుతూ టి.బి వ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, మందులు కూడా ఉచితంగా అందజేస్తుందని, వ్యాధిని త్వరగా గుర్తిస్తే చికిత్స చేయడం సులభం అవుతుందని అన్నారు.సెక్రటరి మల్లేశ్వరరావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పై ప్రతి ఒక్కరూ అవగహన పెంచుకోవాలని, క్షయ వ్యాధి రహిత సమాజం కోసం అందరూ కలిసి కృషిచేయాలని అన్నారు.అనంతరం క్షయ వ్యాధి నివారణ పై ఎమ్.ఎన్.హెచ్.పిలు,హెల్త్ అసిసెంట్స్, ఎ.ఎన్.ఎమ్ లు,మరియు ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## క్షయ నివారణపై అవగాహన కల్పించండి




పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రస్తుత సమాజంలో ప్రాణాంతక అంటువ్యాదులలో ఒకటైన ఈ టి.బి వ్యాధి

వల్ల వ్యక్తిగతంగా, ఆర్థీకంగా, సామాజకంగా కలుగుతున్న దుష్పరిణామాలును ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు వినాసికారి అయిన ఈ టి.బి. ని అంతం చేయడానికి ప్రతీ సంవత్సరం మార్చి 24 తేదీనాడు ప్రపంచ క్షయ దినోత్సవం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం టిబి అవగాహన ర్యాలీ స్థానిక అంబేద్కర్ కూడలి నుండి ఐటిడిఎ వరకు సాగిన ర్యాలీని శిక్షణ కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ జండా ఊపి ప్రార%శీ%భించారు. ఈ ర్యాలీ లో జిల్లా స్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొని క్షయ వ్యాధి నిర్మూలనకై ప్రజల్లో అవగాహన కల్పించడానికి లి"టి.బి హారేగా - దేశ్ జీతేగా"లి అనే నినాద స్పూర్తితో కార్యక్రమం జరిగింది. సంస్థ వారు క్షయ వ్యాధిపై ఇచ్చిన నినాదం లి"అవును! మనం క్షయ ను అంతమొందిచగలం"లి అనే నినాదాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

అనంతరం ఐటిడిఎ సమావేశ మందిరమలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి గోపాల కృష్ణ క్షయ వ్యాధి నివారణ మందు కనుగున్న రాబర్ట్ కాక్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ, క్షయ వ్యాధిపట్ల నిరంతర అవగాహన కల్పించాలని, వారిని గుర్తించి సరైన చికిత్స అందించాలని సూచించారు. అనంతరం క్షయ వ్యాధి నుంచి స్వస్థత పొందిన పాత రోగులకు సన్మానము మరియు బహుమతులు ఇవ్వటం జరిగింది. అదేవిధంగా క్షయ నిర్మూలనే ధ్యేయంగా తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వటం జరిగింది. టి.బి రోగులకు పోషకాహార సహాయార్థం ఆహార పదార్దాలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జామాల్ భాషా, జిల్లా క్షయ నివారాణ అధికారి డా. టి.విశ్వేశ్వర నాయుడు, జిల్లా మలేరియా అధికారి, జిల్లా విద్యా అధికారి షేక్ సలీం భాషా, జిల్లా ఆసుపత్రి వైద్యనిపుణులు డా. సర్వేశ్వర్, ఎన్ జి ఓ ప్రతినిధులు, వివిధ కార్పొరేట్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, ఆశా వర్కర్లు, తదితరులు ఫాల్గొన్నారు.

# సమ్మర్‌లో కూల్ కూల్‌గా ఉండాలంటే..



సమ్మర్ స్టార్ట్ అయ్యింది. ఎండలు మండి పోతున్నాయి.. సూర్యుడి ప్రతాపంతో.. శరీర ఉష్ణోగ్రతలూ పెరిగిపోతున్నాయి. వాతావరణంలోని విపరీతమైన వేడి కారణంగా.. శరీరంలోని నీటినంతా చెమట రూపంలో బయటకు వెళ్తుంది. దీని కారణంగా డీహైడ్రేషన్, అలసట, నిస్సత్తువ వంటి సమస్యలు ఎదురవుతాయి. చెపట ఎక్కువగా పట్టడం వల్ల బాడీలోని ఎలక్ట్రోలైట్స్ స్థాయుల్లో మార్పులు జరుగుతాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని వేసవిలో ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. వేసవికాలంలో డీహైడ్రేషన్ బారిన పడకుండా, బాడీని కూల్‌గా ఉంచడానికి ఏ పండ్లు తీసుకోవాలి.

**కర్బూజ..** కర్బూజలో దాదాపు 90 శాతనికి పైగా నీరు ఉంటుంది. ఇది వేసవిలో శరీరంలోని వేడిని తగ్గించడంతో పాటు.. తక్షణ శక్తిని అందించడానికి సహాయపడుతుంది. కర్బూజలో విటమిన్ ఏ, , బి-6, ఐరన్, మెగ్నీషియం, డైటరీ ఫైబర్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కర్బూజ మిమ్మల్ని హైడ్రేటింగ్‌గా ఉంచడంతో పాటు మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలనూ దూరం చేస్తాయి. కర్బూజలోని కెరోటినాయిడ్స్.. క్యాన్సర్ నుంచి రక్షిస్తాయి. దీంట్లోని విటమిన్-ఎ ఎండలకు చర్మం మీద మచ్చలు పడకుండా కాపాడుతుంది. రోజంతటికీ అవసరమైన సి విటమిన్‌ను కర్బూజా అందిస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. దీంట్లోని పొటాషియం హైపర్‌టెన్షన్‌ను తగ్గిస్తుంది. కర్బూజను జ్యూస్, సలాడ్స్ రూపంలో తీసుకోవచ్చు.

**పుచ్చకాయ..** పుచ్చకాయను.. సమ్మర్ పర్ఫెక్ట్ ఫ్రూట్ అనొచ్చు. దీనిలో 95 శాతం వరకు నీరు ఉంటుంది. ఇది మిమ్మల్ని హైడ్రేటింగ్‌గా, ఫిల్లింగ్‌గా ఉంచుతుంది. పుచ్చకాయ మీ డైట్‌లో చేర్చుకుంటే ఉక్కపోత, వడదెబ్బ నుంచి రక్షణ లభిస్తుంది. చెమట రూపంలో కోల్పోయిన నీరు తిరిగి వస్తుంది. మూత్రం సరిగా రానపుడు, మూత్రం మంటగా అనిపించినపుడు పుచ్చకాయ తింటే మేలు చేస్తుంది. పుచ్చకాయలో పుష్కలంగా ఉండే పొటాషియం గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుచ్చకాయలో లైకోపీన్, విటమిన్ A, B6, C, యంటీఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.


**మామిడిపండ్లు..** మామిడి పండ్లు లేకుండా వేసవిని ఊహించడం అసాధ్యంలో. మామిడి పండ్లలో ప్రొటీన్లు, విటమిన్లు A, B6, C, ఐరన్, ఫోలేట్, మెగ్నీషియం, రైబోఫ్లావిన్, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. మామడి పండులో 82 శాతం నీరూ ఉంటుంది. ఇది జీర్ణ ప్రక్రియ సాఫీగా జరిగేలా చేస్తుంది. మామిడి పండు శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయులను కంట్రోల్‌లో ఉంచుతుంది.

**అరటిపండు..** అరటిపండు అన్ని సీజన్లలోనూ దొరుకుతుంది. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, పొటాషియం, విటమిన్ B6, C వంటి పోషఖాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ రోగనిరధక శక్తిని బూస్ట్ చేస్తాయి. . వేసవిలో నీరసం, నిస్సత్తువ ఎక్కువగా ఉంటాయి. అరటిపండు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. మీరు వేసవిలో కూల్ కూల్‌గా ఉండాలంటే... అరటిపండు షేక్స్, స్మూతీస్ తీసుకోండి.



**తాటిముంజెలు** .. తాటిముంజెలు వేసవిలో మాత్రమే దొరుకుతాయి. తాటిముంజెలలో కార్బోహైడ్రేట్లు, ఫైటో న్యూట్రియంట్లు, క్యాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. వీటిలో క్యాలరీలూ తక్కువగా ఉంటాయి. నీటి శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కాలంలో జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు వీటిని తింటే ఉపశమనం లభిస్తుంది.

# దగ్గు ఎక్కువగా వస్తే టిబి ఉన్నట్లేనా..



కొన్ని సంవత్సరాల నుంచి దేశాలను భయపెట్టే వ్యాధి ఏదైనా ఉందంటే అందులో క్షయ వ్యాధి ఒకటి. ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా ఈ సమస్య కారణాలు.

**క్షయ అంటే..** క్షయ వ్యాధినే టిబి అని పిలుస్తారు. ఇది ఓ రకంగా చెప్పాలంటే అంటు వ్యాధి. ప్రాచీన కాలం నుండి ప్రజలను ఇబ్బంది పెడుతున్నా సమస్య. ప్రతి సంవత్సరం 10 మిలియన్ మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అందులో ఇండియాలో కూడా చాలా మంది ఉన్నారు.

**టిబి రకాలు..** టిబి రెండు రకాలుగా ఉంటుంది. అవి.. టిబి పల్మనరీ, ఎక్స్‌ట్రాపుల్మోనరీ

**లక్షణాలు..** ఊపిరితిత్తుల టిబి ఉంటే కొన్ని లక్షణాలు ఉంటాయి. అవి. దగ్గు, జ్వరం, ఛాతి నొప్పి, ఊపిరి ఆడకపోవడం. దగ్గు 3 వారాల కంటే ఎక్కువగా ఉంటుంది. ఛాతిలో నొప్పి. రక్తం, కఫంతో కూడి దగ్గు.

**ఇతర లక్షణాలని చూస్తే** .. బలహీనంగా ఉండడం, అలసట, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, చలి, రాత్రి చెమటలు పట్టడం, అయితే అందరికీ ఉండాలని లేవు.

**ఎలా టెస్ట్ చేస్తారంటే..?** ఈ సమస్య ఉందా లేదా అని తెలుసుకోవడానికి కఫం ద్వారా టెస్ట్ చేస్తారు. సాధారణంగా అన్ని సమస్యల్లానే ఈ సమస్య కూడా ఉన్నట్లుగా త్వరగా తెలియదు. దీంతో దీనిని కనిపెట్టడం ఓ సవాలు అనే చెప్పొచ్చు.

**అంటు వ్యాధి కాబట్టి..** టిబి గురించి చెప్పాలంటే ఇది అంటు వ్యాధి. సన్నిహిత సంపర్కం ద్వారా 5 నుంచి 15 మందికి సమస్య వస్తుంది. దీనిని కట్టడి చేసేందుకు ప్రభుత్వాలు అనేక విధాలుగా కృషి చేస్తున్నాయి.

**సమస్య తగ్గేందుకు..** ఈ సమస్యని ఎదుర్కోవడం కొద్దిగా కష్టమైన పనే. ఇందుకోసం ముందుగా ఈ వ్యాధిపై అందరికీ అవగాహన కచ్చితంగా ఉండాలి. అలా చేయడానికి STOP టెక్నిక్ బాగా పనిచేస్తుందని చెబుతున్నారు.

**S - స్టిగ్మాస్..** క్షయవ్యాధికి వ్యతిరేకంగా స్టిగ్మాస్ ఎన్నో సంవత్సరాలుగా అందుబాటులో ఉన్నాయి. ఆడవారు ఫెయిల్యూర్ మ్యారేజ్, లైంగిక వేధింపులు, సోషల్ ఐసోలేషన్ వంటివాటికి భయపడతారు. ఇక మగవారు తమకి ఉన్న ఆరోగ్య సమస్యల్ని బయటపెట్టడం, ఉద్యోగాలు పోవడం, ఆఫీస్‌ల్లో వివక్ష వంటి వాటికి భయపడతారు. ఈ రోగ నిర్ధారణ తర్వాత జాతీయ టీబీ ప్రోగ్రామ్‌లో 2 లక్ష మందికి పైగా ఫాలో అప్ చేయడంలో అధ్యయనం చెబుతోంది.

**T-ట్రీట్‌మెంట్..** ట్రీట్‌మెంట్ టైమ్‌లో పేషెంట్స్ మంచి అనుభూతి పొందుతారు. వీరు ట్యాబ్లెట్స్ వేసుకోవడాన్ని పట్టించుకోరు. ట్రీట్‌మెంట్‌ని వదిలేస్తారు. దీని వల్ల సరిగ్గా ట్రీట్‌మెంట్ అందదు.

**O -ఔట్ రీచ్..** కమ్యూనిటీ స్థాయిలో అవసరమైన వారికి, వారి కోసం తీసుకొచ్చిన ప్రోగ్రామ్స్‌కి మధ్య కనెక్టివిటీ లేదు.

**P-ప్రివెన్షన్..** ముందు జాగ్రత్తలు లేకపోవడం వల్ల సమస్య వస్తుంది. కాబట్టి ముందు నుంచి వీటి విషయంలో జాగ్రత్తలు అవసరం. దగ్గు వంటివి ఉంటే ముందు నుంచి నివారణ చర్యలు పాటించాలి. లేకపోతే టిబి వచ్చే ఛాన్సెస్ ఎక్కువగా ఉంటుంది.

**కౌన్సెలింగ్ ముఖ్యం..** పెరుగుతున్న క్షయ వ్యాధి గురించి ముందు నుంచి అవగాహన అవసరం. టీబి కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరికీ దీనిపై కౌన్సెలింగ్ ఇప్పించాల్సి ఉంటుంది. నాయకులు, ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

**చివరిగా..** ప్రపంచవ్యాప్తంగా ఈ సమస్య ఉన్నప్పటికీ.. ఇండియాలో ఇది ఒక్కువగా ఉంది. దీనిని అరికట్టేందుకు సమిష్టి కృషి అవసరం. ట్రీట్‌మెంట్ తీసుకోవడం, నివారణపై దృష్టి పెట్టడం వల్ల సమస్యని పూర్తిగా అడ్డుకోవచ్చు.

# భోజనానికి ముందు పచ్చి బాదం తింటే.. చక్కెర స్థాయిలు తగ్గుతాయ్



భోజనానికి 30 నిమిషాల ముందు 20 గ్రాముల బాదంపప్పు తీసుకుంటే.. పోస్ట్‌ప్రాండియల్ హైపర్గ్లైసీమియా తగ్గిండం, ఇన్సులిన్ మెరుగుపడటం, C-పెప్టైడ్, గ్లూకాగాన్ స్థాయిలు, గ్లూకోజ్ వేరియబిలిటీ, గ్లైసెమిక్ పారామీటర్‌లు మెరుగుపడ్డాయని ఈ అధ్యయనంలో గుర్తించారు. ఓరల్ గ్లూకోస్ టాలరెన్స్ అండ్ కంటిన్యూయస్ గ్లూకోజ్ మానిటరింగ్‌పై గ్లూకోజ్ ప్రొఫైల్‌పై భోజనానికి ముందు అల్మండ్ లోడ్ ప్రయోజనాలు, ప్రభావాలు: ప్రీడయాబెటిస్ ఉన్న ఆసియా భారతీయులలో యాదృచ్ఛిక క్రాస్‌ఓవర్ ట్రయల్స్ పేరుతో నిర్వహించిన అధ్యయనం ఇది స్పష్టమైంది. ప్రీడయాబెటిస్ ఉన్న భారతీయులలో గ్లైసెమియా పారామితులపై భోజనానికి ముందు బాదం ప్రభావాలను గుర్చించడానికి నిర్వహించిన మొదటి అధ్యయనం అని తెలిపారు.

**రోజుకు ఎన్ని బాదం గింజలు తినాలి..?** సాధారణంగా, మనలో చాలా మంది రోజుకు.. 5-6 బాదంపప్పులను తీసుకుంటారు. అవి కూడా ఉదయం పూట తింటూ ఉంటారు. ప్రతి భోజనానికి (టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం) ముందు 20 గ్రాములు/ 17-18 బాదం పప్పులను తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

**అధ్యయనంలో ఎంతమంది ఉన్నారు..?** మధుమేహం ఉన్నవారిని, , తీవ్రమైన అంటువ్యాధులు, ప్యాంక్రియాటైటిస్ హిస్టరీ, కిడ్నీ, లివర్ సమస్యలు, అలెర్జీలు ఉన్నవారు, హైపర్‌టెన్షన్ ఉన్నవారిని ఈ అధ్యయనం నుంచి మినహాయించినట్లు పరిశోధకులు తెలిపారు.

మీన్ బ్లడ్ గ్లూకోజ్ స్థాయిలు 30, 60, 90, 12 నిమిషాలు, ప్రీ మీల్ ఆల్మండ్ లోడ్ ట్రీట్‌మెంట్ డైట్ వర్సెస్ కంట్రోల్ డైట్‌లో గణనీయంగా తక్కువగా ఉన్నాయి," అని అధ్యయనం కనుగొంది." మా అధ్యయనంలో, భోజనానికి 30నిమిషాల ముందు 20g బాదంపప్పును తీసుకున్నారు. నోటి గ్లూకోజ్ లోడ్ కంట్రోల్ డైట్‌తో పోలిస్తే ప్రీ మీల్ ఆల్మండ్ లోడ్ ట్రీట్‌మెంట్ డైట్‌లో రక్తంలో గ్లూకోజ్, సీరం ఇన్సులిన్, ప్లాస్మా గ్లూకాగాన్, సీరమ్ సి-పెప్టైడ్‌లలో గణనీయమైన తగ్గుదలని చూపించింది".

**ఇన్సులిన్ సెన్సిటివిటీ పెంచుతుంది..** భోజనానికి ముందు బాదం లోడ్ 75-గ్రా నోటి గ్లూకోజ్ లోడ్ ద్వారా ప్రేరేపించిన ఇన్సులిన్ విడుదల కంటే 30 నిమిషాల ముందుగానే నిల్వ చేయబడిన ఇన్సులిన్ విడుదలను ప్రేరేపిస్తుంది. పరిశోధకులు ఈ పరికల్పనను "ప్యాంక్రియాటిక్ పంప్" ప్రైమింగ్‌గా అంటున్నారు. బాదంలోని ఫైబర్ కంటెంట్ స్నిగ్ధతను పెంచుతుంది. గ్లూకోజ్ వ్యాప్తికి ఆటంకం కలిగించే పేగు విషయాలు. ఇంకా, దాని కొవ్వు పదార్థం గ్యాస్ట్రిక్ ఖాళీ సమయాన్ని నెమ్మదిస్తుంది, తద్వారా గ్లూకోజ్ శోషణ ఆలస్యం అవుతుందని పరిశోధకలు అంటున్నారు.

బాదంపప్పులో జింక్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి, ఇవి కొవ్వు కణజాలాలలో టైరోసిన్ కినేస్ రిసెప్టర్‌ను ప్రేరేపిస్తాయి. తద్వారా ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది.

**పచ్చివే ఎందుకు..?** సాధరణంగా నానబెట్టిన బాదంపప్పులను తింటూ ఉంటారు. అయితే, ఈ అధ్యయనంలో పచ్చి బాదం పప్పు తిన్నాలని సిఫార్సు చేస్తున్నారు. బాదం పప్పు పచ్చిగా తింటే.. పోషకాల కూర్పు అలాగే ఉంటుంది. బాదం నానబెటితే.. వాటిలోని యాంటీఆక్సిడెంట్ల పరిమాణం తగ్గుతుంది, అలాగే తొక్కలోని పోషకాలూ తొలగిపోతాయని అంటున్నారు.

# ఎండాకాలం కొబ్బరినీళ్లు మంచివని తెగ తాగుతున్నారా?



కొబ్బరి నీళ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అందుకే కొబ్బరి నీటిని మ్యాజిక్ డ్రింక్ లేదా నేచర్స్ డ్రింక్ అని పిలుస్తుంటారు. ఎండాకాలంలో కొబ్బరి నీళ్లు తాగితే డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉండొచ్చు.

అయితే అతి ఎప్పుడూ మంచిది కాదని పెద్దలు చెప్పే మాట. కొబ్బరి నీటితో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. అతిగా తాగితే రోగాల బారిన పడాల్సిందేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

1. డయేరియా రావొచ్చు కొబ్బరి నీళ్లను ఎక్కువగా తాగడం వల్ల జీర్ణవ్యవస్థపై లగ్జేటివ్ ప్రభావం పడుతుంది. కొబ్బరి నీరు సహజ భేది మందు కాబట్టి ప్రేగు కదలికల్లో సమస్యలు వస్తాయి. దీని వల్ల డయేరియా రావొచ్చు.

2. అథ్లెట్లకు సరైనది కాదు వర్కవుట్స్ చేసే వారు హైడ్రేటెడ్ గా ఉండటానికి కొబ్బరి నీటిని తాగొద్దు. దానికి బదులు మంచి నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. కొబ్బరి నీటిలో సోడియం తక్కువగా ఉంటుంది. అలాగే కొన్ని స్పోర్ట్స్ ఎనర్జీ డ్రింక్స్ తో పోలిస్తే కొబ్బరి నీటిలో కార్బోహైడ్రేట్ కంటెంట్ చాలా తక్కువగా ఉంటుంది.

3. వారికి రక్తంలో చక్కెర పెరుగుతుంది రాత్రి పూట కొబ్బరి నీళ్లు తాగడం వల్ల మధుమేహం ఉన్నవారికి రక్తంలో చక్కెర పెరుగుతుంది. మూత్రవిసర్జన పెరుగుతుంది. రాత్రి పూట బాత్రూముకు నిరంతరం వెళ్లాల్సి వస్తుంది. దాని వల్ల నిద్రకు భంగం కలుగుతుంది.

4. ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకు కారణమవుతుంది కొబ్బరి నీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అయితే పొటాషియం ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొబ్బరి నీరు ఎక్కువగా తీసుకోవడంవల్ల హైపర్ కలేమియా ఏర్పడి స్పృహ కోల్పోవచ్చు.

5. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరగొచ్చు కొబ్బరి నీళ్లలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఉంటాయి. అధిక రక్త చక్కెర ఉన్న వ్యక్తులు రోజుకు ఒక గ్లాసు కంటే ఎక్కువ తాగకూడదు.

6. బ్లడ్ ప్రెజర్‌ను తగ్గించవచ్చు కొబ్బరి నీరు రక్తపోటును తగ్గించవచ్చు. ఇప్పటికే అధిక రక్తపోటు కోసం మందులు తీసుకుంటుంటే రక్తపోటు తగ్గడానికి కారణం కావొచ్చు.

7. కిడ్నీ సమస్యలున్న వ్యక్తులకు సమస్యలు తీసుకురావొచ్చు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉన్న వారు కొబ్బరి నీటిని తీసుకోవద్దని వైద్యులు సూచిస్తుంటారు. కొబ్బరి నీటిలో ఉండే పొటాషియం కంటెంట్ హైపర్‌కలేమియాకు కారణమవుతుంది. మూత్రపిండాల రోగుల్లో అధిక పొటాషియం తీసుకోవడం వల్ల ప్రాణాంతక పరిస్థితి తలెత్తవచ్చు.

# వారం రోజుల్లో శరీర బరువు తగ్గించే వాము నీరు



స్థూలకాయానికి చెక్ పెట్టేందుకు లేదా అధిక బరువును తగ్గించేందుకు వ్యాయామం, డైటింగ్ ఒక్కటే సరిపోదు. డైట్‌లో కొన్ని పదార్థాలు చేర్చాల్సి ఉంటుంది. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అందులో కీలకమైంది, అతి ముఖ్యమైంది వాము. వెయిట్ లాస్ ప్రక్రియలో వాము కీలకంగా ఉపయోగపడుతుంది.

వాము దాదాపుగా అందరి ఇళ్లలో ఉంటుంది. వాముతో ఆరోగ్యపరంగా చాలా ప్రయోజనాలున్నాయి. కానీ వాము నీళ్లతో అధిక బరువు తగ్గించుకోవచ్చని చాలామందికి తెలియదు. సాధారణంగా వామును వంటల్లో రుచి కోసం వాడుతుంటారు. లేదా తాలింపులో వినియోగిస్తుంటారు. వాములో పోషకాలు చాలా ఉంటాయి. ఇందులో ఐరన్, ఫైబర్ వంటి పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవి శరీరంలో షుగర్ నియంత్రణకు దోహదపడతాయి. ఇమ్యూనిటీ కూడా పటిష్టమౌతుంది. అందుకే రోజూ వాము నీళ్లు తాగడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు దూరమౌతాయి.

**వాము నీళ్ల ప్రయోజనాలు- జీర్ణక్రియ మెరుగుదల** : వివిధ రకాల ఆహారపు అలవాట్ల కారణంగా చాలామందికి జీర్ణ సంబంధ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. ఈ పరిస్థితుల్లో జీర్ణక్రియను మెరుగుపర్చేందుకు వాము నీళ్లు తాగాల్సి ఉంటుంది. ఇందులో లిక్విఫైడ్ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వాము నీళ్లు తాగడం ద్వారా గ్యాస్, మలబద్ధకం వంటి చాలా సమస్యల్ని తగ్గించవచ్చు. రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటాము.

**బరువు తగ్గడం:** ఒకవేళ మీ శరీర బరువు తగ్గించుకోవాలనుకుంటే..రోజూ పరగడుపున వాము నీళ్లు తాగడం చాలా మంచిది. వాము నీళ్లు తాగడం వల్ల బరువు చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. వాము నీళ్లతో ఆకలి తగ్గుతుంది. అనవసర తిండికి దూరంగా ఉంటారు. దాంతో బరువు క్రమ క్రమంగా తగ్గుతారు. అయితే దీనికోసం ప్రతిరోజూ వాము నీళ్లు తాగాల్సి ఉంటుంది.

**ఇమ్యూనిటీ** : వాము నీళ్లు తాగడం వల్ల శరీరం రోగ నిరోధక శక్తి పటిష్టమౌతుంది. ఎందుకంటే ఇందులో ఉండే పోషకాలు చాలా వ్యాధుల సంక్రమణ నుంచి కాపాడుతాయి. అందుకే ప్రతిరోజూ వాము నీళ్లు డైట్‌లో భాగంగా చేసుకుని తాగాలి. వాము నీళ్లు చేయడం కూడా చాలా సులభం. ఓ గ్లాసు నీళ్లలో అరచెంచా వాము వేసి బాగా మరిగించాలి. చల్లారిన తరువాత వడకాచి తాగడమే. కొద్దిగా నిమ్మరసం వేసుకున్నా బాగుంటుంది.

# గుడ్డుతో పాటు వీటిని కలిపి తింటే సులభంగా బరువు తగ్గుతారు



బరువు తగ్గడానికి వివిధ రకాలుగా ప్రయత్నాలు చేసి, కామ్ అయిపోయారా? బరువు పెరగడం వల్ల డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, హార్ట్ సమస్యలు, కరోనరీ డీసీజెస్ వంటి ఎన్నో రకాల జబ్బుల బారిన పడుతుంటారు. కాబట్టి ఊబకాయం ఎవరికైనా శాపంగా మారుతుంది. అందువల్ల దానిని సమయానికి నియంత్రించడం అవసరం, లేకపోతే నష్టం దాదాపు ఖచ్చితంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడే కొన్ని ఆహారాలను తెలుసుకుందాం. గుడ్లను కొన్ని రకాలుగా తింటే.. బరువు తగ్గేందుకు దోహదపడుతుందని చెబుతున్నారు.

రోజు వారి ఆహారంలో గుడ్లను చేర్చుకోవం చాలా అవసరం.ఎందుకంటే గుడ్డు ఒక సూపర్‌ఫుడ్‌గా పరిగణించబడుతుంది మరియు చాలా మందికి ఇది సాధారణ అల్పాహారం, కానీ ఇందులో ప్రొటీన్ సమృద్ధిగా ఉంటుంది. గుడ్డు ఉడకబెట్టిన గుడ్డు, ఆమ్లెట్, ఎగ్ బుర్జీ మరియు గుడ్డు కూర ఇలా అనేక రకాలుగా తినవచ్చు. ముఖ్యంగా మీరు త్వరగా బరవు తగ్గాలనుకుంటే మీ డైట్ లో గుడ్లతో జత చేయగల కొన్ని ఆహారాలు ఇక్కడ ఉన్నాయి.

బ్లాక్ పెప్పర్ అండ్ ఎగ్ మీరు ఉడికించిన గుడ్లు లేదా ఆమ్లెట్ మీద మిరియాల పొడిని చాలాసార్లు చల్లి ఉండాలి. ఇది గుడ్డు యొక్క రుచిని పెంచడమే కాకుండా, మరింత ఆరోగ్యంగా మారుతుంది. మిరియాల్లో ఉండే పైపెరిన్ అనే సమ్మేళనం బరువు తగ్గడానికి బాగా సహాయపడుతుంది. ఈ కాంబినేషన్లో గుడ్డు తింటే పొట్ట మరియు నడుము చుట్టూ ఉన్న కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

క్యాప్సికమ్ క్యాప్సికమ్‌ను చాలా రెస్టారెంట్లలో గుడ్లతో అలంకరించడం, అందంగా కనిపించడంతోపాటు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని మనం తరచుగా చూసి ఉంటాం. మీరు ఇంట్లో కూడా ఈ విధంగా ఉడికించాలి. క్యాప్సికమ్‌లో విటమిన్ సి ఉంటుంది, ఇది కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. గుడ్డు, క్యాప్సికం కలిపి రోజూ తింటే బరువు తగ్గడం సులువవుతుంది.

క్వినోవా మరియు గుడ్లు: క్వినోవా ఇతర ధాన్యాల కంటే ఆరోగ్యకరమైనది. . క్వినోవాలో మంచి మొత్తంలో ప్రొటీన్, అసంతృప్త కొవ్వులు మరియు ఫైబర్ ఉన్నాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మీరు మీ సాధారణ గిన్నె క్వినోవా గిన్నెలో ఉడికించిన గుడ్లను జోడించవచ్చు.

కొబ్బరి నూనె బరువు తగ్గడానికి కొబ్బరి నూనె గొప్పదని నమ్ముతారు. మనలో చాలా మందికి కొబ్బరి నూనె యొక్క ప్రయోజనాల గురించి తెలుసు, కొబ్బరి నూనెలో సంతృప్త కొవ్వు ఉండదు. అందుకే కొబ్బరినూనెలో ఆమ్లెట్ వేసుకుంటే బరువు తగ్గడం సులువు. ఈ నూనెను తీసుకోవడం వల్ల మీ నడుము చుట్టూ ఉన్న కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పబడింది. మీరు వంట కొబ్బరి నూనెను ఉపయోగించి మీ సాధారణ గుడ్డు వంటలను వండుకోవచ్చు.

గుడ్లు మరియు అవోకాడో అవకాడోలు చాలా ఆరోగ్యకరమైనవి. వాటిలో మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి పొట్ట కొవ్వును తగ్గించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడానికి ముఖ్యమైన మీ శరీరం యొక్క జీవక్రియ రేటును పెంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. మీరు గుడ్డు సలాడ్ గిన్నెలో అవోకాడో ముక్కలను జోడించవచ్చు లేదా మెత్తని అవకాడోలు మరియు ఉడికించిన గుడ్లను ఉపయోగించి టోస్ట్ సిద్ధం చేయవచ్చు.

గుడ్లు మరియు టీ మీకు తెలుసా, మీ ఎగ్ డిష్‌తో పాటు ఒక కప్పు టీ తాగడం వల్ల బరువు తగ్గవచ్చు? మీరు సాధారణ టీ లేదా గ్రీన్ టీ తీసుకోవచ్చు. ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు శరీరంలో ఉన్న కొవ్వును కరిగిస్తుంది, జీవక్రియను మరింత మెరుగుపరుస్తుంది. సాధారణ గుడ్డు వంటకాలకు మరింత పోషక విలువలను జోడించడంలో ఇవి మీకు సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము.

గుడ్లు మరియు బచ్చలికూర బచ్చలికూర ప్రతి ఒక్కరూ తినవలసిన ఒక ఆరోగ్యకరమైన, ఆకుపచ్చ కూరగాయ, ముఖ్యంగా శీతాకాలంలో గుడ్లలో బచ్చలికూర లేదా పాలక్ జోడించడం వల్ల డిష్ యొక్క పోషక విలువలను పెంచడంలో సహాయపడుతుంది. బచ్చలికూరలో తక్కువ కేలరీలు ఉంటాయి మరియు ఇది కిలోల బరువు పెరగకుండా త్వరగా బరువు తగ్గేలా చేస్తుంది. బచ్చలికూర తీసుకోవడం వల్ల కండరాల పెరుగుదల కూడా మెరుగుపడుతుంది.

# హరిద్వార్ గురుకులంలో విద్యార్థులు చేరేందుకు 15 జూలై వరకు ఇంటర్వ్యూలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎవరైనా హిందూ సోదరుడు తన కొడుకును హరిద్వార్ గురుకులంలో చేర్పించాలనుకుంటే, 15 మార్చి నుండి 15 జూలై 2023 వరకు ఆచార్య పాణిగ్రాహి చతుర్వేద సంస్కృత వేద పాఠశాల హరిద్వార్‌లో ఇంటర్వ్యూ ఉంటుంది. "అబ్బాయి క్లాస్-6 పాస్ అయి ఉండాలి." గురుకులంలో బస, భోజనం, పానీయం అన్నీ ఉచితం. మరియు నెలకు 8000 రూపాయల స్కాలర్‌షిప్ కూడా ఇవ్వబడుతుంది! నాలుగు వేదాలు, వ్యాకరణం, సాహిత్యం, ఆంగ్లం మొదలైన ఆధునిక విషయాలలో కూడా పిల్లలకు విద్యను అందించబడుతుంది. మరియు ఒకరు వేదాలలో నిపుణుడిగా తయారవుతారు. ఆచార్య (M.A.) వరకు చదవడానికి కూడా దిశానిర్దేశం చేయబడుతుంది. ఈ సందేశాన్ని మీ అన్ని హిందూ సమూహాలలో ఉంచండి మరియు మీ అద్భుతమైన సనాతన ధర్మ పాఠశాలను వీలైనంత వరకు ప్రచారం చేయడానికి ప్రతి హిందువుని చేరుకోవడానికి ప్రయత్నించండి.

హీరాలాల్ జి 9654009263


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-West-WAT-08-2023, తేదీ. 21.03.2023

**పని పేరు:** అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, కిరండుల్ వారి పరిధీలో KK-II లైను నందు కాంట్రాక్టరు వారి గట్టి రాళ్ళను మెకనైజ్డ్ క్రషర్ ఉపయోగించి 50 MM గేజ్‌లో 14870 ఘ.మీ (స్పెసిఫికేషన్ ప్రకారం) క్రషింగ్ చేయుట, వాటిని భద్రీ డిపోకు రవాణా చేయుట, అన్‌లోడింగ్, గుట్టగ పేర్చుట మరియు వాటిని ఏ రకమైన రైల్వే వ్యాగన్లలోనికి అయిన లోడింగ్ చేయుట.

**ప్రకటిత విలువ:** ₹ 2,31,67,460/-, బయానా ₹ 2,65,800/-, పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 13.04.2023న 1330 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయబడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-1105/N/22-23


# వ్యాధినిరోధక శక్తి పెంపొందించడం ద్వారా టిబి నయం




**విజయనగరం:** క్షయవ్యాధి గ్రస్తుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడం ద్వారా ఈ వ్యాధిని త్వరగా నయం చేయవచ్చుననే అవగాహన కలిగించాల్సి వుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మలీల అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా సర్వజన ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్య కళాశాల బోధన సిబ్బంది, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తగిన అవగాహన కలిగి వుండటం ద్వారా ఈ వ్యాధి నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమం ద్వారా టి.బి.ని దేశం నుంచి తరిమివేయడమే లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మానవహారాన్ని నిర్వహించారు. ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బొత్స సతీష్ కుమార్, వైద్యులు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని టి.బి. వద్దు, ఆరోగ్యం ముద్దు, టి.బి.ని అంతం చేస్తాం అంటూ నినాదాలు చేశారు. మధ్యాహ్నం లెక్చర్ హాలులో వివిధ రకాల టి.బి.పై డా.జి.సౌమిత్, డా.అరుణ్ కుమార్, డా.ఐ.దేవి అమృత తదితరులు మాట్లాడారు.

# విశాఖపట్నంలోని కొత్త కేంద్రంతో భారత దేశంలోని విద్యార్థుల కోసం సీఎఫ్ఏ ఇన్స్టిట్యూట్ కొత్త కేంద్రాలకు విస్తరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సీఎఫ్ఏ ఇన్స్టిట్యూట్, ఆర్థిక రంగంలో ఆలోచనా తీరు, నాయకత్వంలో మెరుగైన పనిని వ్యక్తపరుస్తుంది. మరియు ఇది నవంబర్ 2023 CFA పరీక్షల రిజిస్ట్రేషన్స్‌ని నమోదు చెయ్యడం ప్రారంభించింది. CFA ప్రోగ్రామ్‌కి పెరుగుతున్న డిమాండ్ కి తగ్గట్టు ఇన్స్టిట్యూట్ ఈ సంవత్సరంలో కొత్త పరీక్షా కేంద్రాలను కోయంబతూర్ , నాగ్పూర్ , నోయ్డా , రాయ్ పూర్ , రాంచీ , సూరత్ మరియు వైజాగ్ ప్రాంతాలలో దాని లభ్యత ని పెంచుకోవడానికి మరియు అభ్యర్థుల సౌకర్యం కోసం జోడించింది. ఇవి ఫిబ్రవరీ 2023 పరీక్షల నుంచి పెంచబడిన నాలుగు కొత్త పరీక్షా కేంద్రాలకు జోడించబడ్డాయి. వాటితో కలిపి భారత దేశం మొత్తం 23 నగరాలలో పరీక్షా కేంద్రాలను మరియు ప్రపంచం మొత్తం సుమారు 400 పరిక్షా కేంద్రాలను తీసుకుంది.

CFA ఇన్స్టిట్యూట్ జనవరి 2023 న విడుదల చేసిన ఇంపాక్ట్ యసెస్మెంట్ ఆఫ్ CFA ప్రోగ్రామ్ లేదా స్టడీ యొక్క ప్రభావ అంచనా ప్రకారం 78% కొత్త CFA కార్యక్రమం యొక్క అభ్యర్థులు CFA ప్రోగ్రామ్ వారి భవిష్యత్తు ముఖ్యమైన ప్రభావాన్ని చూపింది అని చెప్పారు. CFA కార్యక్రమానికి భాగస్వాములు గా ప్రపంచ ఎమ్ ఎన్ సి విడుదల చేసారు మరియు భారత దేశ కొత్త CFA చార్టర్ హోల్డర్ రిపోర్ట్ ప్రకారం సగటు కొత్త జీతం అనేది సుమారు సంవత్సరానికి 28.6 లక్ష రూపాయల వరకు ఉంటుంది.

"CFA ప్రోగ్రామ్ అనేది ఆర్థిక మరియు ఇన్వెస్ట్మెంట్ నిర్వహణ కోసం ప్రవేశ పెట్టిన ప్రాధాన్యమైన వృత్తిపరమైన అర్హత. CFA ఇన్స్టిట్యూట్ అనేది ప్రపంచం అంతటా ఉన్న విద్యార్థుల ప్రయాణాన్ని నిరంతరం మెరుగుపరుస్తున్న సంస్థ. ఇది వారి జీవిత మరియు భవిష్యత్తు గమ్యాలను చేరుకోవడానికి వారికి ఎంతగానో సహాయపడుతుంది. మా యొక్క పరీక్షా కేంద్ర విస్తరణ పరీక్ష ని రాయడానికి వచ్చే వారి యొక్క ప్రయాణ ఖర్చులని మరియు ఇబ్బందులని తగ్గిస్తుంది.

# గడప గడపకు పనులకు చెల్లింపులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పూర్తి చేసిన పనులకు వెంటనే చెల్లింపులు జరుగుతున్నాయని జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్ కృష్ణాజి తెలిపారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో గడప గడపకు మన ప్రభుత్వం పనుల వివరాలను తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 15 మండలాల్లోను గడప గడపకు మన ప్రభుత్వం నిధుల నుండి గ్రామస్థాయిలో పనులు మంజూరు జరిగాయని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 814 పనులు రూ. 19.08 కోట్లతో పరిపాలన ఆమోదం, సాంకేతిక పరమైన ఆమోదాలు పొందాయని ఆయన చెప్పారు. 667 మంది కాంట్రాక్టర్లను నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 814 పనులలో 30 పనులకు టెండర్లు పిలవడం పూర్తి అయ్యాయని, కొన్ని పనులను నామినేషన్ పద్దతిలో అప్పగించడం జరిగిందని ఆయన చెప్పారు.

89 పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని ఆయన అన్నారు. బలిజిపేట మండలంలో రెండు రోడ్ల పనులకు 36 లక్షలు రూపాయలు చెల్లించామని, మిగతా పనులకు రూ.6.90 కోట్లు చొప్పున పంచాయతి రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారి, గ్రామీణ నీటి సరఫరా కార్యనిర్వాహక ఇంజనీరు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సాంకేతిక సమస్యల వ లన చెల్లింపులో కొద్దిగా జాప్యం జరిగిందని, చేసిన పనులకు వెంటనే చెల్లింపులకు నిధులు సిద్దంగా ఉన్నాయని ఆయన వివరించారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంచి రహదారులు గ్రామాల్లో వేయడం జరుగుతుందని ప్రజలకు మంచి సదుపాయాలు కలుగుతున్నాయని ఆయన వివరించారు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు తమ గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో మంజూరు అయిన సిమెంట్ రోడ్లు, కాలువలు, రహదారులు, వెంటనే పనులు పూర్తి చేయుటకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జంతువుల పట్ల క్రూరత్వాన్ని ప్రదర్శించవద్దు



**పార్వతీపురం/పాలకొండ, (విశాఖ సమాచారమ్):** జంతువుల పట్ల క్రూరత్వాన్ని ప్రదర్శించవద్దని సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, జంతువులపై క్రూరత్వ నివారణ కమిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. సబ్ కలెక్టర్ అధ్యక్షుతన పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతువుల పట్ల క్రూరత్వ నివారణ పై శుక్రవారం పాలకొండ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ 1960 చట్టం ప్రకారం జంతువులను అక్రమ రవాణా చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. మండలవారీగా యస్ పి సి ఏ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జంతువులను చట్టవిరుద్ధం రవాణా చేయకూడదని, జంతువుల జనన రేట్ వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ జంతువుల పట్ల స్నేహ భావం, మానవత్వం కలిగి ఉండాలని, జంతువులకు ఎలాంటి హాని కలిగించవద్దని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యాక్రమంలో ఉప అధ్యక్షులు సబ్ డివిజనల్ పోలీసు అధికారి జి. వి. కృష్ణారావు, కార్యదర్శి పశుసంరక్షణ అసిస్టెంట్ డైరెక్టర్ పి.మాణిక్యరావు, అదనపు కార్యదర్శి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ బి. సిద్దార్థ, కమిటీ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ యస్. సర్వేశ్వర రావు, పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.మురళీధర రావు, డి.ఎల్.పి.ఓ జె. రామ ప్రసాదరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఏ.లావణ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె. కిరణ్ చంద్ర , దేవాలయ శాఖ ఇన్‌స్పెక్టర్ యస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలు పూర్తి కావాలి



**పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్):** గృహ నిర్మాణాలు పూర్తి కావాల్సిందే అని పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు పార్వతీపురం డివిజన్ గృహ నిర్మాణ ప్రత్యేక అధికారి కె. హేమలత అన్నారు. సీతానగరం మండలం జోగిపేట జగనన్న కాలనీ లే అవుట్ ను శుక్ర వారం హేమలత తనిఖీ చేశారు. 24 గృహాల్లో 6 గృహాలు నిర్మాణం పూర్తి కావడం, మిగిలిన గృహాలు వివిధ దశలలో ఉండటాన్ని గమనించారు. ఏప్రిల్ 15వ తేదీ నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. లబ్దిదారులను మోటివేట్ చేయాలని, త్వరగా నిర్మాణాలు చేయుటకు అన్ని విధాలా సహకరించాలని ఆదేశించారు. మౌళిక సదుపాయాల కల్పనకు జిల్లా కలెక్టర్ పనులు మంజూరు చేసిన మేరకు పనులు పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని ఆమె తెలిపారు. వచ్చే మూడు వారాల్లో అన్ని గృహాలు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులందరికీ ఇ-కేవైసి తప్పనిసరి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రేషన్ కార్డు దారులందరికీ తప్పనిసరిగా ఇ-కేవైసి చేయాల్సిందేనని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివ ప్రసాద్ స్పష్టం చేసారు. శుక్రవారం పాడేరు మండలం సుంద్రుపుట్టు సచివాలయం-3 ను సందర్శించిన ఆయన వాలంటీర్లు, డిజిటల్ సహాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ, దరఖాస్తులు పూర్తిగా పెండింగ్ లో లేకుండా చూడాలని, సకాలంలో లబ్ధిదారులకు అవసరమైన సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న 70 సచివాలయాల పరిధిలో ఆధార్ అప్డేషన్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, జిల్లాలోని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుని ఆధార్ అప్డేషన్ చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆయా సిబ్బంది స్పందించి వెంట వెంటనే సేవలు అందించాలని, జీరో పెండెన్సీ ఉండేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# సచివాలయం ద్వారా రోజుకు కనీసం 10 సేవలు అందించాలి



**విజయనగరం:** గ్రామ సచివాలయాల ద్వారా రోజులో కనీసం 10 సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి సూచించారు. గ్రామాల్లో విద్యుత్ బిల్లులన్నీ సచివాలయం ద్వారానే చెల్లించేలా చూడాలన్నారు. శుక్రవారం గంట్యాడ మండలం, సిరిపురం గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామం లో నున్న గర్భిణీల నమోదు రిజిస్టర్ ను తనిఖీ చేసి స్పాట్ ఫీడింగ్ కు ఎంతమంది వస్తున్నారని ఐ.సి.డి.ఎస్ సిబ్బందిని అడిగారు. సమీపం లో నున్న గర్భిణీలకు పిలిపించి వారితో మాట్లాడారు. హెచ్ బి పరీక్షలు, పౌష్టికాహారం, బరువు తదితర ఆరోగ్య విషయాల పై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలు, ఆహారం పై ఆరా తీశారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికలను పిలిచి మధ్యాన్న భోజనం నాణ్యత గురించి అడిగారు. టాబ్స్ వినియోగం ఎలా ఉందని ప్రశ్నించారు. స్కూల్లో సానిటరీ పాడ్స్ ఇస్తున్నారా అని అడిగారు. సఖి సమావేశాలకు హాజరవుతున్నదీ లేనిదీ అడిగారు. హాజరవుతున్నాం అని చెప్పగా సమావేశాల్లో ఏమేమి చెప్తున్నారని ప్రశ్నించారు. ఆరోగ్య విషయాలు, గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి చెప్తున్నారని బాలికలు కలెక్టర్ కు తెలిపారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ కేస్ట్ సర్టిఫికేట్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని జారీ చేసారని అడిగారు. 35 దరఖాస్తులు అందగా 20 జారీ చేశామని డిజిటల్ అసిస్టెంట్ తెలిపారు. మిగిలినవి కూడా జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. పూర్తి చేసిన గృహాల వివరాలను యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సచివాలయ భవనాన్ని , వెల్నెస్ కేంద్రాన్ని త్వరగా పూర్తి చేయాలని అదేశించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు.

కలెక్టర్ వెంట డిఎం హెచ్ఓ డా.రమణ కుమారి, ఐ.సి.డి.ఎస్.పి.డి శాంతకుమారి, మెడికల్ ఆఫీసర్ డా.శీతల్ వర్మ , తహసీల్దార్ రాఘవ, ఎం.పి.డి.ఓ భవాని, సి.డి.పి.ఓ ఉమా భారతి తదితరులు పాల్గొన్నారు.

# "ప్రణాళికా విభాగపు స్పందన" లో 11 ఫిర్యాదులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిది జోన్ల లో ఉన్న "పట్టణ ప్రణాళిక విభాగపు స్పందన" లో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు ప్రతి శుక్రవారం పత్యేకంగా "పట్టణ ప్రణాళిక విభాగపు స్పందన" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో డిసిపిలు మహాపాత్రో, అరుణ వల్లి, స్పందనలో ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "పట్టణ ప్రణాళిక విభాగం స్పందన" కార్యక్రమంలో ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు -1, మూడవ జోన్ కు -2, నాలుగవ జోన్ కు-1, ఐదువ జోన్ కు-2, ఆరవ జోన్ కు-2, ఎనిమిదవ జోన్ కు-2, మొత్తం 11 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 81878 97569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఓ రేవతి, డబ్ల్యూపిఆర్ఎస్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత మిషన్‌లో చిరుధాన్యాలకు ప్రోత్సాహం

**న్యూఢిల్లీ:** చిరుధాన్యాల ఉత్పత్తిని ప్రోత్సహించేలక్ష్యంగా చేసుకుని వాటిని ప్రజా పంపిణీ వ్యవస్థలో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత మిషన్ కింద సబ్-మిషన్ ఏర్పాటు చేసిందని ఆహార,ప్రజాపంపిణీ శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. గడిచిన అయిదేళ్ళలో దేశంలో 814.17 లక్షల మెట్రిక్ టన్నుల చిరుధాన్యాలు ఉత్పత్తి జరిగినట్లు ఆమె తెలిపారు. 2017-18లో 164.36 లక్షల మెట్రిక్ టన్నులు, 2018-19లో 137.17 ఎల్ఎంటీ, 2019-20లో172.6, ఎల్.ఎం.టీ, 2020-21లో 180.2ఎల్ఎంటీ, 2021-22 లో 159.9 ఎల్ఎంటీ చిరుధాన్యాలు ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ ఆహార ధాన్యాల ఉత్పత్తి అంచనా ప్రకారం 2022-23లో దేశంలో 159.09 లక్షల మెట్రిక్ టన్నులు చిరుధాన్యాలతో సహా మొత్తం 3235.54 లక్షల మెట్రిక్ టన్నులువివిధ రకాల ఆహార ధాన్యాలు ఉత్పత్తి జరగనున్నట్లు అంచనా వేశారు.అయితే 2022-23లో అంచనావేసిన మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తిలో చిరుధాన్యాల ఉత్పత్తి కేవలం 4.92% మాత్రమే.

టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్, ప్రధానమంత్రి పోషణ్ శక్తి నిర్మాణ్ (మిడ్ డే మీల్) తదితర పథకాల కింద లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 2021-22ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్లో 6.07లక్షల మెట్రిక్ టన్నులు చిరుధాన్యాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు.

జాతీయ ఆహార భద్రతా యాక్ట్-2013 ప్రకారం ధాన్యం, గోధుమలు, ముతక ధాన్యం, నాణ్యత కల్గిన ఇతర రకాలను కేంద్ర ప్రభుత్వం ఆహారధాన్యాలుగా గుర్తిస్తోందని అన్నారు. చిరుధాన్యాలకు చట్టంలో ప్రత్యేక నియమం ఏదీ లేదని మంత్రి తెలిపారు. అయితే ఆహార భద్రత చట్టం కింద లబ్ధి పొందుతున్న వారిలో పోషక విలువలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఆయా ప్రాంతాల్లో స్థానికంగా వినియోగిస్తున్న చిరుధాన్యాల ప్రాధాన్యతనుబట్టిచిరుధాన్యాలు కొనుగోలు చేయాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికే చిరుధాన్యాలు టార్గెటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగమైనట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు డిసెంట్రలైజ్డ్ ప్రాక్యూర్మెంట్పద్ధతిలో ముతక ధాన్యం కొనుగోలు, నిల్వ, పంపిణీ చేస్తున్నాయని మంత్రి తెలిపారు.

# నేడు క్రీడాకారుల ర్యాలీ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శని వారం ఉదయం క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు శుక్ర వారం ఒక ప్రకటన జారీ చేశారు. ర్యాలీ శని వారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం మీదుగా ఆర్.టి.సి కాంప్లెక్స్, ఆర్.సి.ఎం చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాల్గొన్న మహిళకు అతిథులు సత్కరిస్తారని అనంతరం కార్యక్రమం ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# స్టార్ పినాకిల్ లో చిన్నారుల గుండె వ్యాధులకు అరుదైన శస్త్ర చికిత్సలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** పుట్టుకతో ఏర్పడే గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం ఆరిలోవ హెల్త్ సిటీ లో ఉన్న స్టార్ పినాకిల్ ఆసుపత్రిలో హార్ట్ పీడియాట్రిక్ కేర్ యూనిట్ 500 మంది చిన్నారులకు శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి రికార్డ్ సాధించిందని ఆసుపత్రి ఎండి డాక్టర్ కె కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్ డాక్టర్ జీవీ రెడ్డి మాట్లాడుతూ ఒడిస్సా ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందుబాటులో ఈ ప్రత్యేక యూనిట్ను స్టార్ పినాకిల్ ప్రారంభించిందన్నారు. రౌండ్ ది క్లాక్ పీడియాట్రిక్ కేర్ యూనిట్ పనిచేస్తుందని తెలిపారు. పీడియాట్రిక్ హార్ట్ సర్జన్ డాక్టర్ ఎల్. విజయ మాట్లాడుతూ గుండెకి రంధ్రం పడడం, గుండె కొట్టుకోవడంలో వ్యత్యాసం, కవాటాల్లో ఇబ్బందులు ,బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి గుండె లోపాలు కొందరు పిల్లల్లో వస్తుందన్నారు. వీరికి త్వరితగతిన చికిత్స అందిస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రమాదం నుండి బయట పడతారన్నారు. సంపూర్ణ చికిత్సకు అవసరమయ్యే నియోనాటోల్ వెంటిలేటర్లు, పీడియాట్రిక్ బాసినేటర్లు, 2డి ఎకో ప్రాబ్స్ , టి ఇఇ ప్రాబ్స్ పరికరాలు తమవద్ద అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పీడియాట్రిక్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన పారా మెడికల్ సిబ్బందితో కూడిన బృందం చిన్నారులకు చికిత్సఅందిస్తుందన్నారు. డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ చిన్నారుల్లో గుండె వ్యాధులు గుర్తించి శస్త్ర చికిత్స అయిన తర్వాత పూర్తిగా కోరుకున్నంత వరకు వైద్య బృందం ప్రత్యేక పర్యవేక్షణ చేస్తుందన్నారు.శుక్రవారం జరిగిన గుండె వ్యాధుల వైద్యశిబిరంలో వందమంది చిన్నారులకు 2డి ఎకో ఇతర పరీక్షలను పినాకల్ ఆసుపత్రి ఉచితంగా నిర్వహించింది.

# 28న ఢిల్లీలో స్కీమ్ వర్కర్ల మహాధర్నా జయప్రదం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 28న ఢిల్లీలోని పార్లమెంట్ ఎదుట జరగబోయే స్కీమ్ వర్కర్ల మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు, అనకాపల్లి జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని లక్ష్మణ విమర్శించారు. స్కీమ్ వర్కర్ల సమస్యలపై కొంతకాలంగా ఆందోళనలో చేస్తున్నామని, అయినా వారికి బడ్జెట్లో కేటాయింపులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గణనీయంగా తగ్గించాయి. న్నారు. స్కీమ్ వర్కర్ల విజయవాడ ఆందోళనను జగన్ ప్రభుత్వం అరెస్టులు, గృహనిర్బంధాలతో అణచివేసిందని విమర్శించారు. అయినప్ప టికీ వందలాది మంది కార్మికులు విజయవాడ వచ్చి నిరసన తెలిపారని గుర్తుచేశారు. పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చా లని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని, రాజ కీయ వేధింపులు ఆపాలని తదితర డిమాండ్లతో ఢిల్లీలో మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఆరు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్లకు ఒక్క రూపాయి జీతం పెంచలేదన్నారు. సమావేశంలో బండారు. వెంకటేష్, పిన్నింటి. రాజు, సి. హెచ్. నాయుడు, వి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితులకు న్యాయం జరగాలి



**విజయనగరం:** ఎస్సి, ఎస్టి అత్యాచార బాధితులకు న్యాయం జరగాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి స్పష్టం చేశారు. అట్రాసిటీ చట్టం క్రింద నమోదు చేసిన కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగింది. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు నమోదైన ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులపై, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించారు. మొత్తం 48 కేసులు నమోదు కాగా, ఆయా డిఎస్పిల పరిధిలో ఉన్న కేసులపై సమీక్షించారు. పెండింగ్ కేసుల్లో సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు.

కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల్లో విచారణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు తక్షణ పరిహారాన్ని అందించాలని చెప్పారు. కేసుల్లో బాధితులకు బెదిరింపులు వస్తే, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జాతాపు తెగకు చెందిన కేసుల్లో, బాధితుల బాధ తెలుసుకొనేందుకు, బాషా అనువాదకులను నియమించి, కోర్టుకు పంపించాలని సూచించారు. కేసులు నమోదుకు అవసరమైన మెడికల్ సర్టిఫికేట్లను త్వరగా మంజూరు చేయాలని సూచించారు.

కమిటీ సభ్యులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీఒక్కరికీ చదువు అవసరమని, ఆడపిల్లలను కూడా కనీసం డిగ్రీవరకు చదివించేందుకు కృషి చేయలని కోరారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. చిన్నతనంలోనే వివాహం చేస్తే, వారి శారీరక ఎదుగుదల సక్రమంగా ఉండదని, అలాంటి స్థితిలో గర్భం దాల్చడం ఒక్కోసారి ప్రాణాంతకమవుతుందని పేర్కొన్నారు. ఎట్టిపరిస్థితిలోనూ గర్భిణులు, శిశువులను వైద్యం కోసం ఆర్ఎంపి వైద్యులకు చూపించవద్దని కోరారు. దీనివల్ల వ్యాధి ముదిరి తల్లీ, పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. కమిటీ సభ్యులు సమావేశలో ప్రస్తావించిన కొన్ని సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు మాట్లాడుతూ, ఈ ఏడునెలల కాలంలో 55 కేసుల్లో సుమారు రూ.1,10,50,000 పరిహారం క్రింద అందజేసినట్లు తెలిపారు. వీటిలో 44 కేసుల్లో 72 మంది ఎస్సిలకు, 11 కేసుల్లో 21 మంది ఎస్టిలకు పరిహారాన్ని ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యుటీ డైరెక్టర్ పి.రత్నం, వివిధ శాఖల అధికారులు, డిఎస్పిలు, తాశిల్దార్లు, విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటీటీ వెబ్ సిరీసులకు సెన్సార్ తప్పనిసరి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సృజనాత్మకత ముసుగులో ఓటీటీ వేదికల్లో ప్రసారమయ్యే వెబ్ సిరీసులకు సెన్సార్ తప్పనిసరి చేయాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య (కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఓటీటీ కొన్ని వెబ్ సిరీసుల్లో మితిమీరుతున్న అశ్లీలత, ధోరణులపై 2021లో 'నిబంధనల్కైతే కచ్చితంగా ఉండాలి' అని సుప్రీంకోర్టు అభిప్రాయపడిరదని, అదే విధంగా తగిన చట్టం, మార్గదర్శకాలను రూపొందించాలని ఢిల్లీ హైకోర్టు సూచించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నేటికీ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా అసాంఘిక వెబ్ సిరీసుల నియంత్రణకు తక్షణం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖకు శుక్రవారం సోషల్ మీడియా వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా ఉద్యమాలు ఉధృతం కాకముందే ప్రభుత్వం స్పందించాలని ఆయన హెచ్చరించారు. సెన్సార్ విధానమే లేని ఓటీటీ ప్రసారాల్లో అసభ్యత శ్రుతిమించి స్వైరవిహారం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీ వేదికల్లో అసభ్య పదజాల వినియోగాన్ని తీవ్రంగా పరిగణించాలని, ప్రసారానికి ముందు వెబ్సిరీసులను అధికార వర్గాలు పరిశీలించాలన్నారు.

ప్రస్తుతం రోజుకు సగటున 70 నిమిషాలు ఓటీటీ వేదికలను వీక్షిస్తున్నారని, భారతీయ వినోద విపణిలో ఓటీటీల వాటా 7 నుంచి 9 శాతంకు పెరిగిందన్నారు. 2018లో ఓటీటీ వేదికలు భారతదేశంలో సుమారు రూ. 2,600 కోట్లు ఆర్జించగా 2023 డిసెంబర్ నాటికి రూ. 12 వేల కోట్లుకు చేరుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 43 కోట్ల మంది ఓటీటీలను చూస్తుంటే అందులో దాదాపు 12 కోట్ల మంది సబ్స్క్రిప్షన్ చెల్లించి వీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. వీక్షకుల్లో అత్యధిక శాతం యువత కావడంతో వాళ్లను ఆకట్టుకోవడానికి కొంతమంది దర్శక, నిర్మాతలు అశ్లీలం, మాదక ద్రవ్యాల సేవనం, మద్యపానం, హింసాత్మక దృశ్యాలతో చాలా వెబ్సిరీసులను చిత్రీకరిస్తూ నటీనటులతో బూతు సంభాషణలను విచ్చలవిడిగా పలికిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ దుశ్చర్యలు యువతపై ప్రభావం చూపుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటీటీల్లో ప్రసారమయ్యే అభ్యంతరకర అంశాలపై రెండేళ్ల క్రితం ఏర్పాటైన మూడంచెల విధానం పూర్తిగా విఫలమైందని, కాబట్టి తక్షణం సమర్ధ విధానాలను అమలు చేయాలని కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు.

# అవంతి కళాశాలలో జాతీయస్థాయి సాంకేతిక సదస్సు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయస్థాయి సాంకేతిక సదస్సు SparX (లైట్నింగ్ ఆఫ్ థాట్స్ పాత్ వే ఆఫ్ ఫ్యూచర్) శుక్రవారం ప్రారంభమైంది.

అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ Dr సి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశాఖపట్నం NSTL డైరెక్టర్ ముఖ్యఅతిథిగాను జేఎన్టీయూ కాకినాడ CSE డిపార్ట్మెంట్ నుంచి ప్రొఫెసర్ జివిఆర్ మూర్తి గారు, భారత్ అటామిక్ రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం నుంచి జయప్రకాష్, మరియు అసిస్టెంట్ డెవలప్మెంట్ ఇంజనీర్ నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖపట్నం నుంచి ఎస్ సుధా, అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.

ముఖ్యఅతిథి ఎన్ ఎస్ టి ఎల్ విశాఖపట్నం డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాస రావు మాట్లాడుతూ భారత కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆత్మ నిర్భర్ భారత్ గుర్తు చేస్తూ మన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మనకు కావలసిన ఉత్పత్తులు మనమే తయారు చేసుకోవాలని అందుకుగాను గాను ప్రతి ఒక్కరూ వినూత్నంగా ఆలోచించడం ద్వారా అది సాధ్యమవుతుందని తెలిపారు అంతే కాకుండా నిజమైన హీరో సైన్టిస్ట్, వాళ్లు మన దేశానికి ఎంతో సేవ చేస్తున్నారని గుర్తు చేశారు మన పురాణాల్లో ఎంతో సైన్స్ ఉందని అవి చదవడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చని చెప్పారు

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ శ్రీ జయ ప్రకాష్ గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ లో ఎనర్జీ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ మరియు ఫుడ్ సెక్యూరిటీ పై పరిశోధన జరుగుతుందని తెలిపారు. సెమినార్స్ ప్రజెంటేషన్ ఇవ్వడం ద్వారా ఆ విషయాలపై నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు.

NRDC అసిస్టెంట్ డిపార్ట్మెంట్ డిన్నర్ శ్రీమతి ఎస్ శ్రీ సుధా గారు విద్యార్థినీ విద్యార్థులు విజయం కోసం ఐదు సూచనలు చేశారు అవి 1. టు బి క్యూరియస్, 2.లెర్న్ ఫ్రమ్ అవర్ మిస్టేక్స్, 3. అస్క్ ఫర్ హెల్ప్, 4. బి ఓపెన్ టు కెరీర్ అపర్చునిటీ, 5.ఫాలో యువర్ మెంటర్ ఈ సూచనలు పాటించడం ద్వారా జీవితంలో విజయం సాధించవచ్చని తెలిపారు.

JNTU కాకినాడ ప్రొఫెసర్ జేవియర్ మూర్తి గారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పోటీ పడాలంటే సాంకేతి సదస్సులు అవసరం అని అప్పుడే విద్యార్థులు సాంకేతిక విషయాల్లో నైపుణ్యం సాధించగలరని తెలిపారు, అలాగే భాష అడ్డంకి కాదని దానికి తానే నిదర్శనమని తాను కూడా మున్సిపల్ స్కూల్లో చదివి విజయాలను సాధించానని తెలిపారు. మన ఆలోచన విధానాన్ని బట్టి మన విజయాల ఆధారపడి ఆధారపడి ఉంటాయని మన ఆలోచనలు ఎప్పుడూ ఉన్నతంగా ఉండాలని సూచించారు.

అవంతి విద్యా సంస్థల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ఇన్నోవేషన్ ప్రమోట్ చేసే విషయంలో ముందుంటుందని సదస్సుల ద్వారా విద్యార్థుల్లోని సాంకేతిక నైపుణ్యాన్ని వ్యక్తులు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి మోహన్ రావు గారు మాట్లాడుతూ స్పార్క్స్ ఈవెంట్ ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిందని వినూత్న ఆలోచనలు ఎప్పుడు భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందని చెప్పారు. విద్యార్థులలో సాంకేతిక విషయ మరియు కమ్యూనికేషన్ లో నైపుణ్యం పెంపొందించుటకు ప్రముఖ విద్యావేత్తలు మరియు పారిశ్రామిక నిపుణులు ఆహ్వానించి ప్రత్యేక ఉపన్యాసాలు నిర్వహిస్తున్నామి తెలియ చేసారు. ఇండియన్ రైల్వేస్ క్రొత్తగా ప్రవేశపెట్టిన వందే భారత్ రైల్ గురించి ఉదహరిస్తూ, పూర్తీ స్వదేశీ పరిజ్ఞానం తో తయారైన రైల్ గ వర్ణిస్తూ, విదాయర్ధులు సదరు విషయాలనుండి స్ఫూర్తి పొందాలన్నారు.

ఈ జాతీయ సాంకేతిక సదస్సులో పేపర్ ప్రజెంటేషన్, HR ఇంట్రాక్షన్, గెస్ట్ లెక్చర్స్ మరియు క్విజ్ వంటి ఈవెంట్స్ నిర్వహించనున్నారు. పేపర్ ప్రజెంటేషన్ లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి డిపార్ట్మెంట్ కి మొదటి బహుమతి కు 2000 రూపాయిలు రెండో బహుమతి 1000 రూపాయలు బహుమతిగా ఇవ్వనున్నారు. అనంతరం ముఖ్య అతిథులను అవంతి కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రియాంక గారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ రావు గారు శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ శాఖధిపతులు, అధ్యాపకులు వివిధ కళాశాల నుంచి 2000 మంది విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-03-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488